




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 55 | వెల : 4 | శుక్రవారం 07 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

## రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌ను దునుమాడిని మోడీ

### అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:**రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శి



ంచారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు..కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు..

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా

## సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి6:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజక వర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక



సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కుల గణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు.

## కేంద్ర కేబిన్ ముందుకు

# కొత్త ఆదాయచట్టం

### నేటి కేబినేట్ ఆమోదం అనంతరం పార్లమెంట్‌కు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:** ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబంధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఉండబోతున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు.

## యూజిసి నిబంధనలు

# దేశ సంస్కృతిపై దాడి

### డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:** యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే



వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు.

### తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్

## వివరాలు వెల్లడించిన ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్,ఫిబ్రవరి6:** తెలంగాణ లో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న పీఈ సెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది. జూన్ 11 నుంచి 14 వరకు తెలంగాణ పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను కాకతీయ వర్సిటీ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 12 నుంచి మే 13 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వర్సిటీ ప్రకటనలో పేర్కొంది.

### తెలంగాణలో విజయవంతంగా బిసి కులగణన

## కాంగ్రెస్ అగ్రనేతలకు మంత్రి సురేఖ లేఖ



**హైదరాబాద్,ఫిబ్రవరి6:**ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనను విజయవంతంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణలో బీసీల హక్కులను పరిరక్షించేందుకు, వారికి మరింత న్యాయం జరిగేలా ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. ఇందులో బీసీ కులగణనను కార్యరూపంలోకి తెచ్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ

### తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

# రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం

**హైదరాబాద్,ఫిబ్రవరి6:** జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో



రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటించాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు

# 12 నుంచి మినీ మేడారం జాతర

## 4 రోజులపాటు జాతర సంబురాలు

### పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి6:** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ



నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు.

### రెడ్లపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

# షోకాజ్ నోటీసు జారీ చేసిన పిసిసి



**హైదరాబాద్,ఫిబ్రవరి6:** రెడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల వరంగల్ లో జరిగిన బిసి సభలో మల్లన్న మాట్లాడుతూ.. రెడ్లపై తీవ్ర పదజాలంతో దూషించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రెడ్డి సంఘాల నేతలు మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని.. కాంగ్రెస్ పార్టీ, అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై కూడా మల్లన్న ఘాటుగానే విమర్శలు చేశారు. ఈ క్రమంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ కోరింది. కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపై కూడా వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

# విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం

### కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత

### ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:**యూజీసీనూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు.కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో



కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ KMC వరంగల్ లో షీ టిమ్ వారి అవగాహనా సదస్సు






**వరంగల్ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని మానన్ భట్ IPS అన్నారు. గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ లో దాదాపు 300 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు –సేఫ్ అప్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో మీ వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు మరియు వివరాలును గుర్తుతెలియని వ్యక్తులుతో పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై,%ు% –సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు మరియు సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలి. అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని మనన్ భట్ అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ %ణ%. సునీత , మరియు షీ టీమ్ నుండి కే. సుజాత ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్.ఐ. కంచి. విద్యాసాగర్ గారుహాజరైనారు.

# నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ




**వరంగల్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉదయం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ స్టేషన్ ఎక్కడ వున్నాడు, మిగితా సిబ్బంది ఏం విధులు నిర్వహిస్తున్నారో స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ పరిసరాలను సీపీ పరిశీలించారు

# చిట్యాల గ్రామ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘ అధ్యక్షునిగా చిలుముల.శ్రీనివాస్ చారి



**న్యూస్ 9,చిట్యాల :**మండల కేంద్రం లో విశ్వ బ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు మొగుళోజు. భగవత్ చారి ఆధ్వర్యంలో చిట్యాల గ్రామ విశ్వ కర్మ అధ్యక్షుని ఎన్నిక కార్యక్రమం లోముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు.రంగాచారి పాల్గొని చిట్యాల గ్రామ విశ్వ కర్మ అధ్యక్షునిగా చిలుములా.శ్రీనివాస,గౌరవ అధ్యక్షునిగా కల్వచర్ల వీరబ్రహ్మం,ప్రధాన కార్యదర్శిగా శృంగారపు.రాం కుమార్,ఉపాధ్యక్షుడిగా చిలుముల రమణాచారి. సహాయ కార్యదర్శిగా కల్వచర్ల రాము, కోశాధికారిగా చిలుముల రాజేందర్. సలహాదారులు. కల్వచర్ల సత్యనారాయణ. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి . చిలుముల రాజమౌళి. కోశాధికారి .కల్వచర్ల కృష్ణమూర్తి... యూత్ విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి. మాటూరి లవన్ బాబు.ఉప్పుల రాజేందర్.. కల్వచర్ల యుగేందర్.. చిలుముల.రాజేష్,వేమూరి. పరిపూర్ణాచారి, కల్వచర్ల కిషోర్ సతీష్ పాల్గొన్నారు..

# త్రాగు నీటి సరఫరా పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత ఫిబ్రవరి 06 (న్యూస్9):** సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష త్రాగు నీటి సరఫరా పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.మన జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా త్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... రాబోయే వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల పై నివేదిక ముందుగానే అందించాలని కలెక్టర్ తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా వేసవి కాలంలో ప్రతి జన ఆవాసానికి పూర్తి స్థాయిలో త్రాగునీటి సరఫరా జరగాలని, దీనికి అనుబంధంగా ఎక్కడ ఇబ్బందులు రాకుండా ముందుగానే చెక్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని, దీనికి సంబంధించి సమాచారం ఎప్పటికప్పుడు తనకు అప్డేట్ చేస్తూ ఉండాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజిలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మిషన్ భగీరథ నిర్వహణకు సంబంధించి ఏవైనా పనులు చేపట్టాల్సి ఉంటే వెంటనే ప్రతిపాదించి ఈనెల 12 తారీఖు లోపు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో త్రాగునీటి సరఫరా ఏ ఆవాసాలకు ఇబ్బంది అవుతుంది వివరాలు తెలుసుకొని, అక్కడ చేపట్టాల్సిన చర్యల పై నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా లీకేజీ లను ఎప్పటికప్పుడు అరి కట్టేలా చర్యలు తీసుకోవాలని, నీటి వృధాను నివారించాలని అన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఈ ఈ ఇంట్రా గంగాధర శ్రీనివాస్ , ఈ ఈ గ్రిడ్ పూర్ణచందర్ , డి. ఈ లు , ఏ. ఈ .లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నం లో చికెన్ ముక్క లేనిదే ముద్ద దిగదు

**అనే చికెన్ ప్రియులకు బ్యాడ్ న్యూస్.. కోళ్లకు కొత్త రోగం.. వామ్మో.. తిరుగుతూనే ఉన్నట్టుండి..పుటుక్కున చచ్చిపోతున్నాయి....ఇప్పటి వరకు 40లక్షల పై మాటే! కోళ్ళకి 20 వారాల వయసు వచ్చేసరికి 23 రకాల వ్యాక్సిన్లు**

**హైదరాబాద్ :** ఆరోగ్యం పట్ల జర భద్రం ఫ్రండ్స్.....లైవ్ చికెన్ అయితే కాస్త ఒకే కానీ ....డ్రెస్సింగ్ కోళ్లు వద్దు గురు...తక్కువ రేట్లకు కొంటున్న చికెన్ స్టాల్స్ఆంధ్రప్రదేశ్.. తెలంగాణ.. అటు ఉభయగోదావరి జిల్లాలతో పాటు.. ఇటు ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో అంతుచిక్కని వైరస్ పౌల్ట్రీ పరిశ్రమను వణికిస్తోంది. అప్పటివరకు ఆరోగ్యంగా కనిపించిన కోడి అంతలోనే మృత్యువాత పడుతుండటం పౌల్ట్రీ నిర్వాహకులను కలవరపెడుతోంది. సాధారణ మరణాలకు భిన్నంగా వేలాది కోళ్లు చనిపోతుండటం వారికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. అంతుచిక్కని వైరస్ చాపకింద నీరులా పౌల్ట్రీలకు విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పౌల్ట్రీ ఫారాల దగ్గర చనిపోయిన కోళ్లు గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. ఒక్కొ ఫారంలో రోజుకు సుమారు పదివేల కోళ్లు చనిపోతున్నాయని చెబుతున్నారు నిర్వాహకులు. అయితే ఈ కోళ్ల మృతికి కారణం ఏంటన్నది గుర్తించలేక పోతున్నారు..యజమానులు. కోళ్ల మృతితో కోడిగుడ్ల ఎగుమతులు భారీగా తగ్గిపోయాయి. ఇక్కడి నుంచి నిత్యం పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలకు నిత్యం 40కి పైగా లారీల్లో కోడిగుడ్లు ఎగుమతి అయ్యేవి. అయితే ఆ సంఖ్య ప్రస్తుతం 25కు పడిపోయింది. మరికొన్ని రోజులు పరిస్థితి ఇలాగే ఉంటే ఆ సంఖ్య సింగిల్ డిజిట్‌కు పడిపోతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కోళ్ల మరణాలు ఇలాగే కొనసాగితే భారీ నష్టాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..పౌల్ట్రీ యజమానులు.

**40 లక్షలకు పైగా కోళ్ల మృతి :** సాధారణంగా అనారోగ్య సమస్యలు, ఇతర కారణాలతో పౌల్ట్రీలోని కోళ్ల సంఖ్యలో రోజుకు 0.05 శాతం లోపు కోళ్లు చనిపోతుంటాయి. లక్ష కోళ్లు ఉన్న పౌల్ట్రీలో రోజుకు 20 నుంచి 50 వరకు కోళ్లు చనిపోతుంటే లెక్కలోకి తీసుకోరు. అయితే ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా



తయారైంది. ఒక్క ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనే గడిచిన 15 రోజుల్లో 40 లక్షల కోళ్లు చనిపోయాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. ఈ కోళ్ల మరణాలకు కారణమైన వైరస్‌ను గుర్తించి..దాని నిర్మూలనకు సహకరించాలని ప్రభుత్వాన్నికోరుతున్నారు..రైతులు.

**ఉన్న కోళ్లను వచ్చిన ధరకు అమ్ముకుంటున్న రైతులు**

సాధారణంగా డిసెంబర్, జనవరి నెలల్లో చలిగాలుల తీవ్రత ఎక్కువై కోళ్లకు ఊపిరితిత్తుల సంబంధిత వైరస్‌లు వ్యాపిస్తుంటాయి. అయితే శీతాకాలంలో వచ్చే వ్యాధులకు భిన్నంగా ఈ వైరస్ లక్షణాలు ఉన్నాయని రైతులు చెబుతున్నారు. తెల్లారేసరికి ఎన్ని కోళ్లు ఉంటాయో తెలియని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం ఒక్క కోడికి వైరస్ సోకిందంటే చాలు.. సాయంత్రానికి ఆ షెడ్డులో ఉన్న వేలాది కోళ్లు ప్రాణాలు కోల్పోతున్నాయి. దీంతో వైరస్ వచ్చి చనిపోతాయేమో అనే భయంతో..బతికి ఉన్న కోళ్లను వచ్చిన ధరకు అమ్మేసుకుంటున్నారు రైతులు.

**శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించిన అధికారులు**

మరోవైపు కోళ్ల అంతుచిక్కని మరణాలకు కారణాలేంటో తెలుసుకునే పనిలో పడ్డారు అధికారులు. పౌల్ట్రీ పార్మ్‌లలో ఇప్పటికే శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కి పంపామని అధికారులు చెబుతున్నారు. ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన తర్వాత కోళ్లకు సోకుతున్న వ్యాధి ఏంటో తెలుస్తుందంటున్నారు. అయితే మరిన్ని కోళ్లకు వైరస్ సోకకుండా రైతులు..చనిపోయిన కోళ్లను బహిరంగ ప్రదేశంలో పడేయకుండా పాతిపెట్టాలని సూచిస్తున్నారు.

**ఆరోగ్యంగా తిరుగుతూ ఉన్నట్టుండి మృతి**

ఈ మరణాలకు అనే వైరస్ కారణం కావొచ్చని అనుమానిస్తున్నారు.. పశు సంవర్ధకశాఖ అధికారులు. 2012, 2020లో కూడా ఇదే తరహాలో వైరస్ వ్యాపించింది. నాలుగేళ్ల క్రితం ఈ వ్యాధి సోకిన అనేక కోళ్లు మృత్యువాతపడ్డాయి. అప్పుడు కోళ్లు ఎందుకు చనిపోతున్నాయో కూడా తెలియని అయోమయం నెలకొంది. వైరస్ సోకి కోళ్లు మరణిస్తున్నాయనే వార్త బయటకు రాగానే అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గిపోయాయి. దీంతో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. అప్పుడు వైరస్ సోకడానికి చాలా రోజుల సమయం పట్టింది. ఇప్పుడు మళ్లీ అదే తరహా వైరస్ వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వైరస్ సోకిన కోడికి లక్షణాలు కనిపించవు. ఎప్పటిలాగే ఆరోగ్యంగా తిరుగుతున్నట్టే కనిపించి.. ఉన్నట్టుండి చనిపోతుంది. అధికారుల సూచనలతో ఇప్పటికే కోళ్లపై వైరస్ ప్రభావం తగ్గేందుకు మందులు ఇస్తున్నారు. ఇక కొల్లేరు ప్రాంతానికి ఈ సారి అధిక సంఖ్యలో వలస పక్షులు రావడం కూడా వైరస్ వ్యాప్తికి కారణమై ఉండొచ్చన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. వైరస్ ప్రభావం కోళ్లపై పడకుండా ఉండేందుకు వాటికి చిన్నప్పటి నుంచే వ్యాక్సిన్లు అందించాలని సూచిస్తున్నారు..నిపుణులు

**20 వారాల వయసు వచ్చేసరికి 23 రకాల వ్యాక్సిన్లు**

కొద్దిరోజుల క్రితం నాటు కోళ్లలో కనిపించిన వింత లక్షణాలు ఇప్పుడు లేయర్, బ్రాయిలర్ కోళ్లకు వ్యాపించాయి. నాటు కోళ్లతో పోలిస్తే లేయర్ కోళ్లకు వ్యాక్సినేషన్ విషయంలో పౌల్ట్రీ వర్గాలు చాలా జాగ్రత్తలు తీసుకుంటాయి. కోడికి 20 వారాల వయసు వచ్చేనాటికి దాదాపు 23 వరకు వ్యాక్సిన్లు వేస్తారు. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా కోళ్లు అంతుచిక్కని లక్షణాలతో మృత్యువాత పడుతుండటం పౌల్ట్రీ వర్గాలను కలవరపరుస్తోంది. ఈ కోళ్ల మరణాలను నియంత్రించకపోతే.. రాబోయే రోజుల్లో పౌల్ట్రీ ఫారాల మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు.

# అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పార్లమెంటు ఎన్నికల్లో వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీ మేరకు

**బీర్కూరు :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పార్లమెంటు ఎన్నికల్లో వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీ మేరకు రాజస్థాన్ చతిస్గడ్ తరహాలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ వికలాంగుల రిజర్వేషన్ తేల్చకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళితే కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేలా తమ ఉద్యమ కార్యాచరణ ఉంటుందని వెల్లడి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పార్లమెంటు ఎన్నికల్లో వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీ మేరకు రాజస్థాన్ చతిస్గడ్ తరహాలోనే తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు గురువారం కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలంలో సంఘం మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2024 అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేజీ నెంబర్ 8 ఐటెం నెంబర్ 8లో తమ పార్టీ అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని వికలాంగులకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్ చతిస్గడ్ రాష్ట్రాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో




రిజర్వేషన్ కల్పించిన మాదిరిగానే అన్ని రాష్ట్రాల్లోనూ వికలాంగులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి పార్లమెంటు ఎన్నికల్లో వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో 8 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుని ఏడాది పూర్తి అయిన వికలాంగుల సమాజానికి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించకుండా వికలాంగుల సమాజాన్ని చిన్నచూపు ధోరణితో చూడటం కాంగ్రెస్ పార్టీకి మంచి సంప్రదాయం కాదని తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బలంగా ఉన్న వికలాంగుల సామాజిక వర్గం ఓట్లను కొల్లగొట్టేందుకు తెలంగాణలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000 పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలు భర్తీ చేస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం 2016 సంవత్సరంవంతంగా అమలు చేస్తామని నాడు పిసిసి అధ్యక్షుని హోదాలో అనేక హామీలు ఇచ్చి వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు మీనమేషాలు లెక్కించడంతోపాటు వికలాంగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి వికలాంగుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్న తీరు తెలంగాణ వికలాంగుల సమాజం గమనిస్తుందని అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ 6000 కు పెంచాలని పార్లమెంటు ఎన్నికల సమయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన హామీ మేరకు రాజస్థాన్ ఛతీస్గడ్ తరహాలో వెంటనే తెలంగాణలోని వికలాంగులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని లేకుంటే వికలాంగుల సమాజాన్ని ఎన్నికల సమయంలో నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేలా తమ ఉద్యమ కార్యక్రమం ఉంటుందని తెలిపారు సంఘం బీర్కూర్ మండలం నూతన అధ్యక్షుడు షేక్ ముఖీం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు జాదవ్ పండరి జిల్లా ఉపాధ్యక్షుడు లకావత్ మోహన్ మహిళా నాయకురాలు కవిత ఓండ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద.....






**వరంగల్ జిల్లా, (న్యూస్ 9 ప్రతినిధి), నర్సంపేట డివిజన్, 06 ఫిబ్రవరి,** ప్రభుత్వ వైద్య కళాశాల లో విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం కలెక్టర్ సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల, లెక్చర్ హాల్, హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని, శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు, హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరంఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో, రమేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**మంథని /రామగుండం,చేరాలరవీందర్ నేత ఫిబ్రవరి-06( న్యూస్ 9):**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ఫ్లోరింగ్ రెన్నోవేషన్ పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. గోదావరిఖని జనరల్ ఆస్పత్రిలో ప్రసవ విభాగం, పేయింగ్ రూమ్స్, రిసెప్షన్ కౌంటర్, హెల్ప్ డెస్క్, అవుట్ పేషెంట్ విభాగాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,...గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో చేపట్టే ఫ్లోరింగ్ రేనోవేషన్ పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఫస్ట్ ఫ్లోర్ లో ఉన్న విభాగాలోని రోగులను, వైద్య పరికరాలను ఆసుపత్రిలో ఇతర భవనాలకు షిఫ్ట్ చేసి ఫ్లోరింగ్ రీనోవేషన్ పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో ఫ్లోరింగ్ రిన్నోవేషన్ కోసం సంబంధిత ఏజెన్సీలకు ముందు కొంత విభాగాన్ని అప్పగించాలని, అక్కడ ఫ్లోరింగ్ ముగిసిన వెంటనే మరో విభాగాన్ని అప్పగించి ప్రణాళిక ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు.రోగులను షిఫ్ట్ చేసే చోట వారికి అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు ఉండే విధంగా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్ర చికిత్సలు, ఔట్ పేషంట్ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ట్రాక్టర్ బైకు ఢీ ఒకరు మృతి



**సంగారెడ్డి :** జిల్లా హత్నూర మండలంలోని కాసాల గ్రామ శివారులో బుదవారం రాత్రి టాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే కాసాల గ్రామానికి చెందిన పాముల కిరణ్ కుమార్ 36 ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీగా జాబ్ కొరకు వెళ్తున్న క్రమంలో దౌల్తాబాద్ నుండి కాసాల గ్రామానికి వస్తున్న టాక్టర్ ట్రాలీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న పాముల కిరణ్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఏపీలో గత ప్రభుత్వ లిక్కర్ అక్రమాలపై కూటమి సర్కార్ సంచలన నిర్ణయం!



**విజయవాడ :**2019 అక్టోబర్ నుంచి 2024 మార్చి వరకూ ఏపీలో మద్యం విధానంపై దర్యాప్తు చేసేలా సిట్ ను ఏర్పాటు చేసింది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ పాలసీ విషయంలో అక్ర మాలు భారీ ఎత్తున జరిగాయని కూటమిలోని పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. 2019 అక్టోబర్ నుంచి 2024 మార్చి వరకూ ఏపీలో మద్యం విధానంపై దర్యాప్తు చేసేలా సిట్ ను ఏర్పాటు చేసిందిఅవును... గత ప్రభుత్వ హాయమలో ఏపీలోని లిక్కర్ పాలసీ వల్ల అక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపణలు వినిపించిన వేళ.. తాజాగా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ కోసం విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు నేతృత్వంలో మరో ఆరుగురు సభ్యులతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందన్ని (సిట్) ఏర్పాటు చేసింది. వాస్తవానికి గత ప్రభుత్వ హయంలో లిక్కర్ పాలసీలో పలు అక్రమాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై గత ఏడాది సెప్టెంబర్ లో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ సమయంలో ఏపీ సర్కార్ సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ పర్యవేక్షణ,
నియంత్రణలోనే సిట్ పనిచేయనుందని అంటున్నారు. ఈ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కు అన్ని ప్రభుత్వ శాఖలూ సహకరించాలని.. దర్యాప్తు పురోగతిపై ప్రతీ 15 రోజులకు ఒకసారి తమకు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదే శించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వ్యులు జారీ చేశారు .కాగా... గత ప్రభుత్వ హయాంలో.. ప్రాచుర్యం పొందిన మద్యం బ్రాండ్లు ఏవీ మార్కెట్ లో కనిపించకుండా చేశారని.. వాటిని ఓ ప్లాన్ ప్రకారం అణగదొక్కేశారని.. మాన్యువల్ విధానం ద్వారా మద్యం కొనుగోలు చేసి పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపారని ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే!

# పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**మంథని / రామగుండం,చేరాలరవీందర్ ఫిబ్రవరి -06 (న్యూస్ 9):** రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్లలో పర్యటించి అక్కడి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. 23వ డివిజన్ భీమునిపట్నం కాలువల్లో ఉన్న వ్యర్థాలను యంత్రాలతో శుభ్రం చేయించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. టీచర్స్ కాలనీ పార్క్, కాలనీలోని గుంతల్లో మురుగు నీటి వ్యర్థాలను వెంటనే తొలగించాలని అన్నారు. బస్ స్టాండ్ ఆవరణలోని నైట్ షెల్టర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంసి డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ నిరసన



**సంగారెడ్డి:** స్థానిక ప్రజలు రైతులకు మద్దతు తెలుపుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో.. -స్థానిక ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి పాల్గొని నిరసన తెలిపారు... సంగారెడ్డి జిల్లా నల్లవల్లి, ప్యారానగర్ గ్రామాల పరిధిలో జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్ ఏర్పాటును.... వ్యతిరేకిస్తున్న స్థానిక ప్రజలు రైతులకు మద్దతు తెలుపుతు అఖిల పక్షం. ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్ మండల పరిధిలో నర్సాపూర్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి పాల్గొని నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా మాజీ అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ బీఆర్ఎస్ నాయకులు దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి సింగాయి పల్లి గోపి చౌటి జగదీష్ సత్యం గౌడ్ కౌన్సిలర్ లు వంటెద్దు సునీతాబాల్ రెడ్డి,రాంచందర్ పంబల్ల బిక్షపతి సరితాఆంజనేయులుసంగసాని సురేష్ నాయకులు షేక్ హుస్సేన్ మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్ మొహమ్మద్,నర్సింగ్ రావు తొంట వినయ్ జ్ఞానేశ్వర్ గుప్త సద్దాం విఠల్ గుప్త జనార్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# విధులకు ఆలస్యం ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

**నిజామాబాద్, విద్యా, వైద్య విభాగం, ఫిబ్రవరి 6 :** ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విధులు నిర్వర్తించాలని, లేకుంటే చర్యలు తప్పవని డీఈవో అశోక్ హెచ్చరించారు. గురువారం నగరంలోని వినాయక్ నగర్ లోని ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలను (జి యూపిఎస్) జిల్లా విద్యా శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు రాలేదు. దీంతో సమయ పాలన పాటించని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిపై ముగ్గురు టీచర్ల గ్యాంగ్ రేప్

**కృష్ణగిరి జిల్లా :**కంచె చేను మేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. విద్యర్థులకు విద్యాబుద్ధులు చెప్పించి, స్కూల్లో వారికి తల్లితండ్రుల తరహా రక్షణ సైతం కల్పించాల్సిన ఉపాధ్యాయులే కీచకులుగా మారారు. ఇందులో భాగంగా... ఓ విద్యార్థినిపై ముగ్గురు ఉపాధ్యాయులు సాముహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అత్యంత ఘోరమైన ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. అవును... 30, 40, 50 ఏళ్లు దాటిన ముగ్గురు ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు 13 ఏళ్ల విద్యార్థినిపై సాముహిక లైంగిక దాడికి పాల్పడ్డారనే ఘటన తాజాగా తీవ్ర కలకలం రేపుతోంది! దీంతో... సభ్య సమాజం తల దించుకునేలా కూతురి వయసున్న అమ్మాయిపై ఇలా మృగాలుగా మారి ప్రవర్తించిన ముగ్గురు టీచర్స్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు! వివరాల్లోకి వెళ్తే... తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లాలోని ప్రహుత్వ పాఠశాలలో మైనర్ విద్యార్థిపై ముగ్గురు ఉపాధ్యాయులు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో సదరు విద్యార్థిని గర్భం దాల్చింది. ఈ



సమయంలో జరిగిన విషయం తన తల్లికి చెప్పింది. దీంతో ఆమె.. తన బిడ్డను గత నెల రోజులుగా స్కూల్ కి పంపించలేదు!

ఈ సమయంలో స్కూల్ కి సెలవు పెట్టి మరీ అబార్షన్ కోసం సదరు విద్యార్థిని తల్లి ప్రయత్నించారట. ఈ క్రమంలో ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి తెలిసిందని అంటున్నారు. దీంతో... దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. ఈ విషయంపై శిశు సంక్షేమ అధికారులను ఆశ్రయించి, బాధితురాలితో ఫిర్యాదు చేయించారు. వెంటనే... అధికారులు సదరు విద్యార్థిని కృష్ణగిరి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఈ ఘటనపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో.. రంగంలోకి దిగిన పోలీసులు ఆ ముగ్గురు ఉపాధ్యాయులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని డీఈవో సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.

ఇక పోలీసులు అదుపులోకి తీసుకున్న ఉపాధ్యాయులు వరుసగా చిన్నస్వామి (57), ప్రకాశ్ (37), ఆర్ముగం (45) గా చెబుతున్నారు. ఈ ఘటన బయటకు రావడంతో.. నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు, విద్యార్థుల తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క స్టాలిన్ సర్కార్ పైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పవన్ ను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న ఏమిటీ 'స్పాండిలైటిస్'!



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ తో బాధపడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ సమయంలో.. పవన్ ను అంతలా ఇబ్బంది పెడుతున్న ఆ స్పాండిలైటిస్ ఏమిటి.. అది ఎంత ప్రమాదం.. అది ఎందుకు వస్తుంది.. మొదలైన చర్చలు తెరపైకి వచ్చాయి. అవును... పవన్ కల్యాణ్ అనారో గ్యంతో బాధపడుతున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ వెల్లడించింది. ఈ సందర్భంగా.. ఆయన వైరల్ ఫీవర్ తో ఇబ్బం దిపడు తున్నారని.. జ్వరంతోపాటు స్పాండిలైటిస్ బాధపెడుతోందని.. వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుం టున్నారని.. వీటి మూలంగా గురువారం జరిగే రాష్ట్రం క్యాబి నెట్ మీటింగ్ కు పవన్ కల్యాణ్ హాజరుకాకపోవచ్చని తెలిపింది. దీంతో... పవన్ ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. గతంలో ఆయన పలుమార్లు వెన్ను నొప్పితో బాధపడ్డారని.. ఈ సమయంలో ఆయనను అంతగా ఇబ్బంది పెడుతున్న ఈ స్పాండిలైటిస్ వ్యాధి ఏమిటి.. ఇది ఎందుకు వస్తుంది.. లక్షణాలు ఏమిటి.. ఎంత ప్రమాదకారి మొదలైన విషయాలు తెరపైకి వస్తున్నాయి. వాస్తవానికి స్పాండిలైటిస్ అనేది మెడదగ్గర గట్టిగా దెబ్బ తగలడం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వస్తుందని అంటున్నారు. దీనివల్ల మెడ నుంచి వెన్నుముక వరకూ విపరీతమైన నొప్పి వస్తుందని.. ఈ వ్యాధి మహిళల కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా పురుషులను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. కొన్ని సందర్భంగాల్లో కనీసం మెడను పక్కకు కూడా తిప్పనివ్వదని అంటున్నారు. ఈ క్రమంలోనే తీవ్రమైన మెడనొప్పి వల్ల తల తిరగడం, కళ్లు తిరిగి పడిపోవడం, నడుస్తున్న సమయంలో ముందుకు తూలిపోతున్నట్లు అనిపించడం వంటివి జరుగుతాయని చెబుతున్నారు. వీటితో పాటు వాంతులు, వికారం వంటివి ఉంటాయని.. చేతులు, కాళ్లు తిమ్మిరులుగా అనిపిస్తాయని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ వైద్యుల సమక్షంలో విశ్రాంతి తీసుకుంటున్నారని చెబుతు న్నా రు. కాగా... అటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా విధులు నిర్వ హిస్తూ.. మరోపక్క ఇప్పటికే ఒప్పుకుని కొంత షూటింగ్ కూడా చేసుకున్న సినిమాలను వీలైనంత త్వరలో ఫినిష్ చేసి, విడుదల చేయాలని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో ఆమె అటు మానసికంగానే కాకుండా.. ఇటు శారీరకంగానూ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్లున్నారని అభిమానులు భావిస్తున్నారు.

# 'ఫ్రీ పనామా'నెగ్గిన ట్రంప్ 48 ఏళ్ల తర్వాత ఫ్రీ జర్నీ!

**అమెరికా :**అయితే, తమ దేశానికి చెందిన ఆస్తిపై అమెరికా పెత్తనం ఏమి టంటూ పనామాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. తానే కట్టించిన కాల్వలో.. తానే ఫీజు కడుతూ ప్రయాణించింది అమెరికా.. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది.. కానీ, ఇప్పుడు కథ మారింది. పనామాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పంతం నెరవేరింది. నౌకాయాన భారం తగ్గిస్తూ 1914లో అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాలను కలుపుతూ అమెరికా భారీ వ్యయంతో పనామా కాల్వను నిర్మించింది. మొదట్లో దీనిని అమెరికానే నిర్వహించింది. అయితే, తమ దేశానికి చెందిన ఆస్తిపై అమెరికా పెత్తనం ఏమిటంటూ పనామాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. చివరకు ఘర్షణలు కూడా చెలరేగాయి. పరిస్థితులు తీవ్రంగా మారడంతో 1977లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న జిమ్మీ కార్టర్ పనామా కాల్వను తటస్థంగా ఉంచే షరతుపైఅప్పజెప్పారు. ఏ ముప్పు వచ్చినా అమెరికాకు దానిని రక్షించుకొనే హక్కు ఉంది. అమెరికా అప్పగించాక పనామా ప్రభుత్వం కూడా కాల్వ అభివృద్ధికి



భారీగానే ఖర్చు చేసింది. ట్రంప్ పనామా కెనాల్ విషయంలో మొదటినుంచి ఒకటే పట్టుదలగా ఉన్నారు. ఆ పంతం ఇప్పుడు కొంత నెగ్గించుకొన్నారు. పనామా కాల్వలో అమెరికా నౌకలు ఉచితంగా ప్రయాణించేందుకు ఆ దేశం ఒప్పుకొనేలా చేశారు. ఈ మేరకు అమెరికా రక్షణ మంత్రి హెగ్సే, పనామా పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఫ్రాంక్ అలెక్స్ కు మధ్య ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం యుద్ధ నౌకలు ఈ కెనాల్ నుంచి ప్రయాణించినప్పుడు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదు. అమెరికాకు భారీగా మిగులు..పనామాలో ఫ్రీ జర్నీతో అమెరికా ప్రభుత్వ నౌకలకు భారీ మొత్తంలో నగదు మిగులుతుందని భావిస్తున్నారు. పనామా అక్రమ వలసదారులపై విరుచుకుపడుతోందని అమెరికా రక్షణ మంత్రి మెచ్చుకొన్నారు. పనామా కాల్వలో ఫ్రీ జర్నీని అమెరికా విదేశాంగ శాఖ కూడా ధ్రువీకరించింది. కొన్నేళ్ల కిందటే పనామా అమెరికాకు రాయితీలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. మరిప్పుడు ఎంతవరకు ఇస్తారో చూడాలి. తాజా అంగీకారంతో ట్రంప్.. పనామా కాల్వను తిరిగి స్వాధీనం చేసుకోవడం నిలిచిపోతుంది. ఓ దశలో సైనిక శక్తినీ ఉపయోగిస్తామని ఆయన హెచ్చరించిన సంగతి తెలిసిందే. అమెరికాకు చెందిన 40 శాతం కంటైనర్లు పనామాలో ప్రయాణిస్తాయి. అయితే, ఇక్కడ చైనా సంస్థలు ఓడరేవుల్లో పెట్టుబడి పెట్టాయి. ఇది ట్రంప్ నకు కంటగింపుగా మారింది.

# శవాలను దాటుకుంటూ.. సవాళ్లను ఈదుకుంటూ.. అమెరికా నుంచి వలసదారుల ప్రయాస



**అమెరికా :**సైనిక విమానంలో.. ఒకటే బాత్రూంలో.. వేల కిలోమీటర్ల ప్రయాణం.. ఇదీ అమెరికా వెనక్కుపంపిన భారత వలసదారుల గాథ.. మరి దీనికి ముందు ఏం జరిగింది..?ఎలాగోలా పరాయి గడ్డకు చేరి.. అక్కడే కలో గంజో తాగుతూ.. కాయకష్టం చేసుకుంటూ.. వీలైతే చదువుకుంటూ జీవనం సాగించిన వాంఁతా.. ఉన్నపళంగా కట్టుబట్టలతో బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఒకే ఒక్క సంతకం పోటు వారిని దేశం నుంచి గెంటేసింది.. సైనిక విమానంలో.. ఒకటే బాత్రూంలో.. వేల కిలోమీటర్ల ప్రయాణం.. ఇదీ అమెరికా వెనక్కుపంపిన భారత వలసదారుల గాథ.. మరి దీనికి ముందు ఏం జరిగింది..?సరైన అనుమతులు లేకుండా తమ దేశంలో ఉంటున్న విదేశీయులను ట్రంప్ సర్కారు అమెరికా నుంచి బలవంతంగా పంపుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 205 మంది భారతీయులను సీ17 సైనిక విమానంలో తరలిస్తున్నట్లుగా రెండు రోజుల కిందట కథనాలు వచ్చాయి. అయితే, బుధవారం పంజాబ్ చేరిన విమానంలో 104 మంది మాత్రమే ఉన్నారు. అడ్డదారిలోనైనా అమెరికా కలలు నెరవేర్చుకోవాలని.. తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకుని వెళ్లినవారు. ఇప్పుడు వీరి భవిష్యత్తు ఏమీ తోచడం లేదు. పంజాబ్ రాష్ట్రం హెూషియాపుర్ జిల్లా తహ్లీ గ్రామ వాసి హర్వీందర్ సింగ్ అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానంటే ఓ ఏజెంట్ కు రూ.42 లక్షలు ఇచ్చాడు. కానీ, వీసా రాలేదని చెప్పడంతో ఢిల్లీ నుంచి ఖతర్.. అనంతరం బ్రెజిల్ చేరాడు. చివరగా అమెరికా గడ్డపై కాలుమోపాడు. ట్రంప్ దెబ్బతో మళ్లీ మొదటికి వచ్చాడు. బ్రెజిల్ నుంచి పెరూ విమానం ఎక్కిస్తామన్నారు. అదేమీ చేయలేదు. తర్వాత ట్యాక్సీల్లో కొలంబియా, పనామా తీసుకెళ్లి నౌక ఎక్కిస్తామన్నా అదీ లేదు. రెండురోజుల పాటు అక్రమమార్గంలో ప్రయాణించాం. తర్వాత పర్వతాల్లో వెళ్లాం. మెక్సికో సరిహద్దుకు చేరేందుకు చిన్న బోటులో కుక్కేశారు. 4 గంటలు ప్రయాణించాక బోటు తిరగబడి ఒకరు, పనామా అడవిలో మరొకరు చనిపోయారు" అని అతడు వాపోయాడు. పంజాబ్ లోని దారాపుర్ గ్రామానికి చెందిన సుఖ్ పాల్ సింగ్ 15 గంటలు సముద్రంపై, 45 కి.మీ. పర్వతమార్గంలో ప్రయాణించాడు. ఈ క్రమంలో గాయాలైతే మరణమే అని.. దారిలో ఎన్నో మృతదేహాలు కనిపించాయని, కొద్దిసేపట్లో మెక్సికో దాటి అమెరికాలోకి చేరతామనగా జలంధర్ కు చెందిన ఓ వ్యక్తి అరెస్టయ్యాడు. మా ప్రయణం వృథా అయింది" అని సుఖ్ పాల్ తెలిపాడు. 14 రోజులు చీకటి గదుల్లో బంధించారని సూర్యుడిని చూడనే లేదని చెప్పాడు. వేలాది పంజాబీ యువకులు, పిల్లలను చూశానని వారందరిదీ ఒక్కటే దుస్థితి అని చెప్పుకొచ్చాడు. అమెరికా నుంచి వచ్చేసి నవారిలో హరియాణా, గుజరాత్ కు చెందినవారు 33 మంది చొప్పున ఉన్నారు. 30 మంది పంజాబీలు,ఉన్నారు.

న్యూస్ 9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బంగ్లాలో విధ్వంసం మళ్లీ మొదలు

## ఈసారి టార్గెట్ 'బంగబంధు' భవనం!

**న్యూఢిల్లీ,** తాజాగా బంగ్లాదేశ్ లో హింసాగ్ని చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో నిరసనకారులు మరోసారి రెచ్చిపోయారు.బంగ్లాదేశ్ లో షేక్ హసీనా నివాసంపై జరిగిన దాడి, అనంతరం ఆమె దేశాన్ని విడిచి వెళ్లిపోవడం మొదలైన ఘటనలు తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో బంగ్లాదేశ్ లో మరోసారి హింసాత్మక ఘటనలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి 'బంగ్లాలో విధ్వంసం' అనే విషయం చర్చనీయాంశంగా మారింది. అవు ను... బంగ్లాదేశ్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు వ్యాఖ్యా నించినా, అవామీ లీగ్ పార్టీ శ్రేణులే లక్ష్యంగా హింసాత్మక ఘటనలు చెలరేగుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ సమ యంలో... ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి, 'బంగ బంధు'గా పేర్కొందిన షేక్ ముజిబుర్ రెహమాన్ చారిత్రక నివాసంపై తాజాగా దాడి జరిగింది.వివరాల్లోకి వెళ్తే... ఇటీవల జరిగిన కొన్ని కీలక పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా పదవి కోల్పోయిన షేక్ హసీనా సోషల్ మీడియా వేదికగా



ప్రసగించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో... మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయాలని అమావీ లీగ్ పార్టీకి ఆమె పిలుపునిచ్చారు.దీంతో... ఢాకాలో ఈ ఘటనలు చెలరేగినట్లు చెబుతున్నారు. ఈ సమయంలో బంగబంధు భవనానికి నిపు ్పపెట్టడం వైరల్ గా మారింది. అయితే... ఈ విషయంపైనా షేక్ హసీనా స్పందించారు. ఇందులో భాగంగా... "వారు భవనాన్ని కూల్చివేయగలరు కానీ చరిత్రను కాదు.. అది వారు గుర్తించుకోవాలి" అని వ్యాఖ్యానించారు.ఈ సమయంలో ఈ ఘటనలు కొనసాగుతున్నాయని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన నిరసనకారులు... ఈ భవనం అధికారవాదానికి, ఫాసిజానికీ చిహ్నమని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో... 1972 నాటి రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని వారు ప్రతిజ్ఞ చేస్తున్నట్లు చెబుతున్నారు.కాగా... షేక్ హసీనా తండ్రి బంగ్లాదేశ్ విముక్తి పోరాటాన్ని భారత్ సాయంతో నాడు పూర్తి చేశారు. అనంతరం 1975లో ఆయన అధికార నివాసంలో ఉండగానే సైన్యం దాడి చేసి చంపేసింది. ఈ ఘట నలో ఆయనతో పాటు కుటుంబంలోని మొత్తం 18 మంది ప్రా ణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆ దేశ చరిత్రలో పెద్ద మ చ్చగా మిగిలిపోయింది!అయితే.. ఆ సమయంలో హసీనా, ఆమె సోదరి రెహానా జర్మనీలో ఉండటంతో బ్రతికిపోయారు! ఇక ఈ ఘటన అనంతరం.. అవామీ లీగ్ పాలనలో ఈ బం గ్లాను మ్యూజియంగా మార్చారు. బంగ్లా చరిత్రలో పొందింది.

# యూఎస్ లో భారత వలసదారులకు సంకెళ్లు... కేంద్రం క్లారిటీ ఇదే!




**అమెరికా:**ఈ సమయంలో వారి కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేసి ఉన్నట్లు పలు ఫోటోలు నెట్టింట హల్ చల్ చేశాయి!అమెరికాలో అక్రమంగా నివస్తిస్తున్న విదేశీయులపై ట్రంప్ ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. తన ప్రమాణస్వీకారం అనంతరం అక్రమ వలసదారులకు అమెరికాలో అవకాశం లేకుండా చేస్తున్నారు! ఈ సమయంలో.. భారతీయులను వెనక్కి పంపినప్పుడు వారికి సంకెళ్లు వేశారంటూ కొన్ని ఫోటోలు వైరల్ అయ్యాయి. దీనిపై తాజాగా కేంద్రం క్లారిటీ ఇచ్చింది.అవును.. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను ట్రంప్ సర్కార్ మిలటరీ విమానంలో బుధవారం వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తొలివిడతలో భాగంగా... 104 మంది భారతీయులను అమృత్ సర్ కు పంపించింది. ఈ సమయంలో వారి కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేసి ఉన్నట్లు పలు ఫోటోలు నెట్టింట హల్ చల్ చేశాయి!దీంతో... ఈ ఫోటోలు వైరల్ కావడంతో పాటు, పెను రాజకీయ దుమారాన్ని లేపాయి. భారతీయుల కాళ్లకు గొలుసులు, చేతికి సంకెళ్లు ఉన్న ఫోటోలు షేర్ చేస్తూ తీవ్రంగా ఖండించారు కాంగ్రెస్ నేతలు! ఈ సందర్భంగా.. వారిని నేరస్థులుగా ట్రీట్ చేస్తూ పంపించడం అవమానకారమని, ఓ భారతీయుడిగా తాను ఇవి చూడలేకపోతున్నానని పవర్ ఖేడా ఆవేదన వ్యక్తం చేశారు.ఆ ఫోటోలు పెను దుమారం రేపడంతో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ డిపార్ట్ మెంట్ ఆ ఫోటోలపై నిజ నిర్ధారణ ప్రక్రియ చేపట్టింది. ఈ సందర్భంగా... అవి భారతీయుల ఫోటోలు అనే ప్రచారం ఫేక్ అని తేలినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టింది.ఈ సందర్భంగా... భారత వలసదారులను సంకెళ్లు వేసి స్వదేశానికి పంపించినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న దృశ్యాలు నకిలీవని.. ఆ ఫోటోల్లో ఉన్నది భారతీయులు కాదని.. వాస్తవానికి అవి అమెరికాలో ఉన్న కొంతమంది అక్రమ వలసదారులను గ్వాటెమాలాకు పంపిస్తున్నప్పటి ఫోటోలని రాసుకొచ్చింది. దీంతో... ఈ దుమారానికి బ్రేక్ పడినట్లే అనే కామెంట్లు వినిపిస్తున్నాయి.కాగా... 104 మంది అక్రమ వలసదారులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన అమెరికా సైనిక విమానం సి-017.. బుధవారం మధ్యాహ్నం 1:55 గంటలకు అమృత్ సర్ అంతర్జాతీయ విమానశ్రయానికి చేరుకున్న సంగతి తెలిసిందే. ఇలా వచ్చినవారిలో 33 మంది హర్యానా, 33 మంది గుజరాత్, 30 మంది పంజాబ్ వాసులతో పాటు ముగ్గురు యూపీ, ముగ్గురు మహారాష్ట్ర, ఇద్దరు చండీగఢ్ వాసులు ఉన్నట్లు చెబుతున్నారు.

# గాయమైతే కుట్లు వేయకుండా ఫెవీక్విక్ తో చికిత్స చేసిన నర్సు

**కర్ణాటక :**సాధారణంగా ఏదైనా వస్తువు విరిగిపోతే ఏం చేస్తాం? ఫెవీక్విక్ తో అతికించే ప్రయత్నం చేస్తాం.

సాధారణంగా ఏదైనా వస్తువు విరిగిపోతే ఏం చేస్తాం? ఫెవీక్విక్ తో అతికించే ప్రయత్నం చేస్తాం. మరి.. అలాంటి ఫెవీ క్విక్ ను శరీర భాగాలకు గాయాలైతే.. దాన్ని ఉపయోగించి వైద్యం చేస్తామంటే? ఉలిక్కిపడటమే కాదు.. ఈ తరహా వైద్యం చేసే వారికి దూరంగా పారిపోతాం. కానీ.. ఒక నర్సు మహాతల్లి మాత్రం తాను ఫెవీ క్విక్ తో వైద్యం చేస్తానని చెప్పటమే కాదు.. అలానే కొన్నేళ్లుగా చేస్తున్నానని.. తనను నమ్మాలని చెప్పిన షాకింగ్ ఉదంతం కర్ణాటకలో చోటు చేసుకుంది.రాష్ట్రానికి చెందిన హావేరీ జిల్లాకు చెందిన జ్యోతి ప్రభుత్వ ప్రాథమిక చికిత్స కేంద్రంలో నర్సుగా సేవలు అందిస్తున్నారు. నెల క్రితం పద్నాలుగేళ్ల చిన్నారి చెంపకు తీవ్ర గాయమైతే.. ఆమె తల్లిదండ్రులు స్థానిక అదూర్ ప్రాథమిక చికిత్స కేంద్రానికి తీసుకొచ్చారు. చికిత్సలో భాగంగా గాయానికి కుట్లు



వేయకుండా.. ఫెవీ క్విక్ వాడుతుండటం చూసిన పాప తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు.కుట్లు వేస్తే ముఖానికి మరక పడుతుందని.. అదే ఫెవీ క్విక్ వాడితే చర్మంలో కలిసి పోతుందని చెప్పటంతో వారు అవాక్కు అయ్యారు. అలా వద్దని చెప్పగా.. తాను కొంతకాలంగా అలానే చేశానని.. మంచి ఫలితాలు వచ్చినట్లుగా చెప్పటం గమనార్హం. దీంతో.. నర్సు జ్యోతి చేస్తున్న పనికి హడలిపోయిన వారు ఆమె చేసే పనిని వీడియో తీసి అధికారులకు కంప్లైంట్ చేశారు. ఈ వైనం షాకింగ్ గా మారింది. దీంతో ఆమెను వేరే ప్రాంతానికి బదిలీ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు.అయితే.. ఆమె వైద్యం గురించి తెలిసిన వారంతా పెద్ద ఎత్తున ఆందోళన చేయటం.. ఇదేం తీరు? అంటూ విమర్శలు కురిపించటంతో వైద్య అధికారులతో ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి సమావేశమయ్యారు. సదరు నర్సును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు ఫెవీక్విక్ లాంటి వాటితో వైద్యం చేయకూడదని.. హెల్త్.. ఫ్యామిలీ వెల్ఫేర్ సర్వీసెస్ కమిషన్ కార్యాలయం తాజాగా ఒక నోట విడుదల చేసింది. ఈ ఉదంతంలో స్టాఫ్ నర్సుదే పూర్తి బాధ్యతని.. ప్రాథమిక రిపోర్టు ఆధారంగా ఆమెను విధుల నుంచి తొలగిస్తున్నట్లుగా పేర్కొంటూ.. ఈ వైనంపై విచారణకు ఆదేశించారు.

# మాష్టారు కానిస్టేబుల్.. స్టూడెంట్ ఎస్ఐ ఒకే స్టేషన్ లో!

**వికారాబాద్ జిల్లా :**ఈ ఆసక్తికర సంఘటనకు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ వేదికగా మారింది.సినిమా సీన్ కాదు. కానీ.. సినిమాటిక్ గా అనిపించే సీన్. తనకు పాఠాలు చెప్పి.. కెరీర్ లో ఎదిగేందుకు ఎంతో సాయం చేసిన టీచరు కానిస్టేబుల్ గా పని చేస్తున్న పోలీస్ స్టేషన్ కు.. ఆయన దగ్గర పాఠాలు నేర్చుకున్న శిష్యురాలు ఎస్ఐగా ఛార్జ్ తీసుకోవటం.. తనకంటే ఎదిగిన శిష్యురాలికి సంతోషంగా సెల్యూట్ చేసిన వైనం గురించి తెలిస్తే వావ్ అనకుండా ఉండలేరు. ఈ ఆసక్తికర సంఘటనకు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ వేదికగా మారింది. అసలేం జరిగిందంటే..వికారాబాద్ జిల్లా పరిగి మండలం చౌదరిగూడ గ్రామానికి చెందిన ప్రభావత్ లాల్యానాయక్ ఒక నిరుపేద కుటుంబం నుంచి ఎదిగారు. ప్రభుత్వ హాస్టల్ లో ఉంటూ ఇంటర్ పూర్తి చేసి.. తర్వాత పాల్వంచలో డిగ్రీ పూర్తి చేశారు. ఎంఏ బీఈడీ పూర్తి చేసిన అనంతరం పరిగిలోని ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో లెక్చరర్ గా చేరారు. కొవిడ్



వేళ.. కాలేజీ మూతపడటంతో జాబ్ పోయింది. దీంతో ఉపాధిని కోల్పోయారు. పట్టుదలతో పోటీ పరీక్షలకు సిద్ధమై 2020లో కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. అయితే. లాల్యా నాయక్ లెక్చరర్ గా చేసే సమయంలో మరో నిరుపేద కుటుంబ నేపథ్యం ఉన్న జబీనా బేగం ఇంటర్ లో చేరారు. చదువులో చురుగ్గా ఉండే జబీనాను లాల్యానాయక్ ప్రోత్సహించారు. సెకండ్ ఇయర్ర లో ఆమెకు పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధమవుతున్న విషయాన్ని తెలుసుకొని.. వారితో మాట్లాడి పెళ్లి ప్రయత్నాన్ని విరమించేలా చేశారు.ఇంటర్ పూర్తి అయ్యాక డిగ్రీ చదివే వరకు ఆమెకు అండగా నిలిచారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న శిష్యురాలికి అండగా నిలిచారు. సలహాలు ఇచ్చేవారు. గురువు ప్రోత్సాహం.. శిష్యురాలి పట్టుదల కలిపి ఆమె ఎస్ఐగా 2024లో జరిగిన పరీక్షలో ఎంపికయ్యారు. ఏడాది ట్రైనింగ్ పూర్తి చేసుక న్నఆమెకు బుధవారం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. అది కూడా తన గురువు కానిస్టేబుల్ గా పని చేస్తున్న మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో. దీంతో.. తన పై అధికారిగా స్టేషన్ కు వచ్చిన శిష్యురాలికి.. కానిస్టేబుల్ గా పని చేస్తున్న లాల్యానాయక్ స్టేషన్ గుమ్మం వద్దే అందరిని ఆకట్టుకుంది.


# మహబూబ్ నగర్ లో దారుణం.. క్లాస్ రూంలో ఉరేసుకున్న స్టూడెంట్



**మహబూబ్ నగర్ :** గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని క్లాస్ రూంలోనే ఉరి వేసుకుంది. తోటి విద్యార్థులు గమనించి టీచర్లకు చెప్పడంతో అంతా కలిసి హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే విద్యార్థిని చనిపోయిందని వైద్యులు వెల్లడించారు. మహబూబ్ నగర్ జిల్లాలో గురువారం ఉదయం చోటుచేసుకుందీ విషాదం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తికి చెందిన ఆరాధ్య బాలనగర్ మండల కేంద్రంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది.

ఏం జరిగిందో ఏమో కానీ గురువారం గురుకుల పాఠశాలలోని తరగతి గదిలో ఆరాధ్య ఉరివేసుకుంది. ఉదయం 6:30 గంటలకు ఆరాధ్య సీలింగుకి వేలాడుతుండడాన్ని తోటి విద్యార్థినులు గమనించారు. టీచర్లను పిలుచుకు వచ్చి ఆరాధ్యను కిందకు దింపారు. ఆపై ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు ధ్రువీకరించారు. కాగా, ఆరాధ్య ఆత్మహత్యకు కారణాలేంటనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాదాపూర్‌లో మళ్లీ డ్రగ్స్ పట్టివేత



**హైదరాబాద్, ఫిబ్రవరి 06:** మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకు న్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండ ీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనం తర ం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప ్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరా బాద్‌లో వెల్లడించిన విషయం విధితమే.హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు.ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్ల డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు.

ఇంకో వైపు హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరుగా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంభిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు.

# ఎల్బీనగర్ ఘటనపై జీహెచ్ఎంసీ సీరియస్.. అనుమతులు రద్దు




**హైదరాబాద్, ఫిబ్రవరి 6:** నగరంలోని ఎల్బీనగర్ సెల్లార్ కుంగిన ఘటనపై జీహెచ్ఎసీ సీరియస్ అయ్యింది. భవన నిర్మాణ అనుమతులను బల్దియా రద్దు చేసింది. సెట్ బ్యాక్ లేకుండా అపార్ట్‌వె ంట్‌ను నిర్మిస్తున్నారని.. బారికేడింగ్, రిటర్నింగ్ వాల్ లేకుండానే సెల్లార్ తవ్వకం జరిగిందని తేలింది. అసలు జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు జరిపారని.. ముగ్గురు మృతికి కారణమయ్యారంటూ బిల్డర్‌పై క్రిమినల్ కేసు పెట్టింది జీహెచ్ఎంసీ. జాగ్రత్తలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా జీహెచ్ఎంసీ ఈ కేసు పెట్టింది. అలాగే బిల్డర్‌కు జీహెచ్ఎంసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది.

ఎల్బీనగర్‌లోని సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కూలి ముగ్గురు కూలీలు మృతి చెందిన ఘటనలో ఓనర్ కుస్మా రమేష్‌పై 106(1) 125 బీఎన్ఎస్ సెక్షల కింద ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతులు రాము, వీరయ్య, వాసు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించగా.. గాయపడిన బిక్షపతి ఎల్బీనగర్‌లోని కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం శరీరంలో అక్కడక్కడ కొన్ని గాయలతో నిలకడగానే బిక్షపతి ఆరోగ్యం ఉన్నట్లు తెలుస్తోంది. పేదవారు కావడంతో కనీసం హాస్పిటల్ బిల్లు కూడా కట్టలేని పరిస్థితిలో బిక్షపతి కుటుంబం ఉంది.ఆందోళన.మరోవైపు ఘటనా స్థలం వద్ద మృతుల కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం పూరైనా మృతదేహాలను ఇవ్వకుండా బిల్డర్ అడ్డుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.కాగా.. ఎల్బీనగర్‌లోని మన్సూరాబాద్ చంద్రపురి కాలనీలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కూలీలు దుర్మరణం చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సెల్లార్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో ఓ వైపు నుంచి ఒక్కసారిగా మట్టిదిబ్బలు కూలాయి. ప్రమాద సమయంలో పలువురు కూలీలు అక్కడే ఉన్నారు. అయితే ప్రమాదం జరిగిన వెంటనే కొంత మంది కూలీలు పక్కకు జరిగి ప్రాణాలు కాపాడుకోగా.. నలుగురు కూలీలు మాత్రం మట్టిదిబ్బల కింద పడిపోయారు. వెంటనే సహాయ చర్యలు చేపట్టినప్పటికీ మట్టిదిబ్బల కింద ఊపిరాడక ముగ్గురు కార్మికులు మృతి చెందగా..మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు తండ్రీకొడుకులు కాగా.. మరొకరు మేనల్లుడు. ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.

బీఆర్ఎస్ విమర్శలు చేయడం అనవసరం.. మేము చేసి చూపించాం..

# తాజాగా బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల



**ఆదిలాబాద్ జిల్లా :**ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ "సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ఈ కారణంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు.

దీంతోపాటు ఉచిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. అసలు దేశంలో ఏ రాష్ట్రం కులగణన చేయలేదన్నారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు.అనేక మంది ఆసక్తి..ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. ఈ సర్వేలో కొన్ని అంశాలు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి. కానీ బీఆర్ఎస్ పార్టీ గతంలో సర్వే చేసి వివరాలు పూర్తిగా బయట పెట్టలేదని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న పనులు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి.

# ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తాం



**హైదరాబాద్:** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'లక్ష డప్పులు-వేయి గొంతులు'కు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బుధవారం వైజంక్షన్ వద్ద కూకట్‌పల్లి ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దండోరా కార్యక్రమంలో పాల్గొని డప్పు కొడుతూ అందరిలో ఉత్సాహాన్ని నింపారు. మొదట కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీ వర్గీకరణ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటుచేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణను ఆమోదించాలని కేసీఆర్ కేంద్రానికి వినతి పత్రాన్ని అందజేశారని, వర్గీకరణపై కేంద్రం ఆమోదించి ఏడాది గడిచినా రేవంత్ సర్కార్ వర్గీకరణ బిల్లును అమలు చేయలేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగనిర్వహించబోయే లక్ష డప్పులు-వేయి గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనకు ప్రభుత్వం అడ్డుకోకుండా అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన యుగంధర్‌రెడ్డిశాసనసభ, శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం తెలపడంపై కూకట్‌పల్లి కాంగ్రెస్ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్‌రెడ్డి తన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలానగర్‌లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును అమోదింపచేసి మాదిగల పట్ల ప్రేమను సీఎం చాటారన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని సాహసాన్ని చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదింప చేసి మాదిగ సోదరులకు దేవుడయ్యారని మాదిగ సోదరుల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని మాదిగలకు న్యాయం చేస్తూ వారిని అక్కున చేర్చేకున్న సీఎం చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కలలుగన్న సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతో, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే సాధ్యపడిందని తన మనోభావాన్ని వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు కృషి చేసిన మందకృష్ణ మాదిగకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణతో రానున్న రోజుల్లో మాదిగలకు మంచి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# భారతీయులకు సంకెళ్లు... జై శంకర్ ఇలా -అక్రమ వలసదారులు అలా!

**న్యూఢిల్లీ :**అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు ప్రక్రియ తీవ్ర చర్చనీయంశంగా మారిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను వెనక్కి పంపడం సంగతి అలా ఉంచితే.. వారిని కాళ్లు, చేతులూ బంధించి భారత్ కు తిరిగి పంపడం మాత్రం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై విదేశాంగ మంత్రి జైశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.అవును... అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను ట్రంప్ సర్కార్ మిలటరీ విమానంలో బుధవారం వెనక్కి పంపిన సమయంలో.. అక్కడ ఉన్న అక్రమ వలసదారుల కాళ్లకు గొలుసులు, చేతికి సంకెళ్లు ఉన్న ఫోటోలు సంచలనంగా మారాయి. ఈ ఫోటోలపై ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్ డిపార్ట్ మెంట్ నిజ నిర్ధారణ ప్రక్రియ చేపట్టింది.ఈ సందర్భంగా... అవి భారతీయుల ఫోటోలు అనే ప్రచారం ఫేక్ అని తేలినట్లు వెల్లడించింది. ఆ ఫోటోల్లో ఉన్నది భారతీయులు కాదని.. వాస్తవానికి అవి అమెరికాలో ఉన్న కొంతమంది అక్రమ వలసదారులను గ్వాటెమాలాకు పంపిసున్నప్పటి ఫోటోలని రాసుకొచ్చింది. దీంతో... మిగిలిన వాళ్లతో పోలిస్తే భారతీయుల విషయంలో ట్రంప్ కాస్త గౌరవ భావంతోనే ఆలోచించినట్లున్నారనే చర్చ జరిగింది.



ఈ లోపు తమ దేశంలో ఉంటున్న అక్రమ వలసదారులైన భారతీయులను తిరిగి స్వదేశానికి పంపుతున్న వ్యవహారానికి సంబంధించిన వీడియోను యూఎస్ బోర్డర్ పెట్రోల్ చీఫ్ మైఖేల్ డబ్ల్యూ బ్యాంక్స్ పంచుకున్నారు. ఆ వీడియోలో.. బహిష్కరించబడిన భారతీయులు విమానంలో ప్రవేశిస్తున్నప్పుడు వారి చేతులు, కాళ్లకు సంకెళ్లు వేసి ఉండటం స్పష్టంగా కనిపించింది.ఈ క్రమంలో.. అమెరికా నుంచి భారత్ కు పంపబడిన పలువురు వ్యక్తులు స్పందించారు. ఈ సందర్భంగా... తమను విమానంలో బంధించి ఉంచారని.. తిరిగి భారత్ లో ల్యాండ్ అయిన తర్వాతే సంకెళ్ల నుంచి విముక్తి లభించిందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో రాజ్యసభలో స్పందించిన జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు.వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్న వ్యవహారంపై విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ... అమెరికాలో ఏళ్ల నుంచి ఈ అక్రమవలసదారుల ప్రక్రియ జరుగుతూనే ఉందని.. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోందని.. వీరి సంఖ్య 2012లో 530 ఉంటే.. 2019లో 2 వేలకు పెరిగిందని అన్నారు.ఈ నేపథ్యంలోనే అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ ఫోర్స్ మెంట్ చూసుకుంటుందని.. వలసదారులను తరలించే విషయంలో నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారని తెలిపారు. ఇందులో ఎటువంటి మార్పూ లేదని.. కాకపోతే మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని తమకు సమాచారం ఉందని చెప్పుకొచ్చారు.

# రఘురామ నియోజకవర్గంలో ఐపీఎస్ సునీల్ మనుషులు? ఏమవుతోంది?




**అమరావతి :** డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ మధ్య వివాదం మరింత ముదు రుతోంది. ఇప్పటికే రఘురామపై కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ కుమార్ పై కేసు నమోదైన విషయం తెలిసిందే.. అయితే తాజాగా, రఘురామ నియోజకవర్గం ఉండి పరిధిలోని ఆకివీడులో పోలీసు స్టిక్కర్లు ఉన్న కారులో ఐపీఎస్ సునీల్ కుమార్ ఫొటోతో ముగ్గురు వ్యక్తులు హల్ చల్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరు ఏదో ప్లాన్ తోనే ఆకివీడు వచ్చారని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు ఫైర్ అవుతున్నారు.

కాగా, తన నియోజకవర్గంలో ఐపీఎస్ సునీల్ మనుషులు తిరగడాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామ సీరియస్ గా తీసుకున్నారు. ఈ విషయంపై స్పందించిన ఆయన ఇన్నోవా కారులో ఆకివీడు వచ్చిన వారి కోసం తాను ఆరా తీస్తున్నానని చెప్పారు. గుత్తికొండ వెంకట జోగారావు అనే వ్యక్తికి చెందిన కారులో వచ్చిన ముగ్గురు రౌడీయిజం చేశారని ఆరోపించారు. పోలీసు స్టిక్కర్ తగిలించుకున్న వ్యక్తులకు ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. పట్టపగలు రౌడీయిజం చేయడానికి వస్తే పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఐపీఎస్ సునీల్ చెబితేనే వారు ఆకివీడు వచ్చారని తనకు తెలిసిందని రఘురామ చెప్పారు.సునీల్ కుమార్ అనుచరుడైన కారు యజమాని జోగారావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ మిషన్ పేరుతో ఆగథాలు ఎక్కువ చేస్తున్నారని, ఆ సంస్థకు తనకు సంబంధం లేదని రఘురామ చెప్పగలరా? అంటూ ప్రశ్నించారు. ఆకివీడు ఘటనకు సునీల్ కుమార్ బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రశాంతమైన ప్రాంతంలో కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు చూస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "తన కస్టోడియల్ టార్చర్ కేసులో ఎవరినీ వదిలిపెట్టేది లేదు" అంటూ వార్నింగ్ ఇచ్చారు. సునీల్ కుమార్ ను టీడీపీ వదిలిపెట్టినా తాను ఉపేక్షించనని చెప్పారు. తాను ఏ తప్పూ చేయలేదని తన హృదయానికి తెలుసు అని అన్నారు.యితే ఆకివీడులో ఆక్రమణల తొలగింపు సందర్భంగా కొందరు సునీల్ కుమార్, అంబేద్కర్ ఫోటోలతో పట్టణంలోకి వచ్చారు. వారు స్థానికులు కాకపోవడంతో గొడవ చేసేందుకు వచ్చారనే సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు.

# తెలంగాణ సచివాలయంలో నకిలీ తహసీల్దార్ కలకలం

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోకి ఓ నకిలీ తహసీల్దార్ ప్రవేశించేందుకు ప్రయతి ్నంచడం కలకలం రేపింది. తిప్పర్తి తహసీల్దార్ అని చెబుతూ అంజయ్య అనే వ్యక్తి నకిలీ ఐడీ కా ర్డుతో సచివాలయంలోకి ప్రవేశించేందుకు ప్రయ త్నించాడు. అయితే, అనుమానం వచ్చిన భద్రతా సిబ్బంది అతడ్ని అడ్డుకున్నారు.ఆ తర్వాత తిప్పర్తి ఎమ్మార్వో కార్యాలయానికి ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవడంతో అంజయ్య నకిలీ తహసీల్దార్ అని తేలింది. ఈ క్రమంలో ఎస్‌టీఎఫ్ ఎస్ఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు.. అంజయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.అంజయ్య వచ్చిన వాహనంపై కూడా తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అని స్టిక్కర్ కూడా ఉండటం




గమనార్హం. కాగా, ఇటీవలే ఓ నకిలీ ఉద్యోగిని పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన మరువక ముందే మరోసారి అలాంటి ఘటనే చోటు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనామిక్ సమ్మిత్ కోసం వెళ్లి దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని వచ్చిన నేపథ్యంలో తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ ఇంటెలిజెన్స్ ఏఎస్ఐ యూసుఫ్, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తనిఖీలు నిర్వహించారు.తాను రెవెన్యూ శాఖలో జూనియర్ అస్టెంట్ ఉద్యోగినంటూ ఖమ్మంకు చెందిన భాస్కర్ రావు అనే వ్యక్తి హాజరయ్యాడు. పోలీసుల తనిఖీ సందర్భంగా భాస్కర్ రావు ఐడీపై అనుమానం రావడంతో తమదైన శైలిలో విచారించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

# ఉపాధి హామీ పథకం.. తెలంగాణలో 1.21 లక్షలకు పైగా జాబ్ కార్డులు తొలగింపు!

**హైదరాబాద్:** 2023-24 మధ్య కాలంలో తెలంగాణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి 1,21,422 మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్రం వెల్లడించింది. లోక్ సభలో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(సీపీఐ) ఎంపీ ఎస్.వెంకటేశన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ సమాధానమిచ్చారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 68 లక్షలకు పైగా(68,86,532) మంది కార్మికులను, తొలగించారని, 2022-23లో 86,17,887 మంది కార్మికులను తొలగించారని వెల్లడించారు. ఉపాధి హామీ పథకంలో రాష్ట్రాల వారీగా డేటాను కూడా మంత్రి తెలిపారు. తెలంగాణ నుంచి 1.21 లక్షలకు పైగా జాబ్ కార్డులను తొలగించినట్లు తెలిపారు. ఇక ఆంధ్రప్రదేశ్ లో 3,60,80 మంది కార్మికులను ఉపాధి జాబితా నుంచి తొలగించినట్లు వెల్లడించింది.

నకిలీ,తప్పు జాబ్ కార్డులు, పలు కుటుంబాలు గ్రామాలను శాశ్వతంగా విడిచిపెట్టి వెళ్లడం, గ్రామాలను పట్టణ ప్రాంతాలుగా మార్చడం వంటి కారణాల వల్ల ఉపాధి హామీ పథకంలో తొలగింపులు జరిగాయని మంత్రి చెప్పారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మెటీరియల్ కాంపోనెంట్స్ కోసం పెండింగ్ నిధులు రూ.282.74 కోట్లు, కార్మికులకు ఇవ్వాల్సిన నిధులు రూ.15.46 కోట్లు చెల్లించాల్సి ఉంది. దేశంలోని గ్రామీణ




నిరుద్యోగులకు ఉపాధిని కల్పించడమే లక్ష్యంగా మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో ఉపాధి హామీ పథకం కోసం వాస్తవ విడుదల మొత్తాలు ప్రారంభ బడ్జెట్ అంచనాలను మించిపోయాయి. దీనిని బట్టి ఉపాధి పొందేవారి సంఖ్య అర్థం అవుతుంది.2020-21 ఆర్థిక సంవత్సరంలో, కేంద్ర ప్రభుత్వం రూ. 61,500 కోట్లు కేటాయించింది. కానీ చివరికి రూ. 1,11,170.86 కోట్లు విడుదల చేసింది. అయితే, ఈ సంఖ్య తరువాతి సంవత్సరాల్లో తగ్గుదల కనిపించింది: 2021-22లో, విడుదల రూ. 98,467.84 కోట్లకు తగ్గించబడింది. 2022-23లో రూ. 90,810.99 కోట్లకు తగ్గించబడింది.2023-24 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ప్రారంభంలో రూ. 60,000 కోట్ల కేటాయింపును ప్రకటించినప్పటికీ, వాస్తవానికి విడుదల రూ. 89,268.30 కోట్లుగా ఉంది.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అంటే ఏమిటి?మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనేది గ్రామీణ భారతదేశంలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన కార్యక్రమం. నైపుణ్యం లేని కార్మికులకు కనీసం 100 రోజుల హామీ వేతన ఉపాధిని అందిస్తుంది.2005లో ఆమోదించబడిన భారతీయ పౌరులకు 'పని చేసే హక్కు'ను అందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఈ పథకం ప్రవేశపెట్టబడింది. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం లేని కార్మికులకు జీవనోపాధి భద్రతను పెంచడమే ఈ పథకం లక్ష్యం.ఈ పథకం అమలు బాధ్యత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలకు ఉందని మంత్రి కమలేష్ పాశ్వాన్ వెల్లడించారు. జాబ్ కార్డులను అప్ డేట్ చేయడం తొలగించడం అనేది రాష్ట్రాలు నిర్వహించే ఒక సాధారణ ప్రక్రియ అని తెలిపారు. అయితే జాబ్ కార్డులను తొలగించే సమయంలో నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన కుటుంబాల జాబ్ కార్డులను రద్దు చేయలేమని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ స్పష్టం చేశారు.

# భారీగా తగ్గిన చికెన్ ధరలు.. కానీ తినాలంటే వణికిపోతున్న ప్రజలు



**నిజామాబాద్ :**నాన్ వెజ్ ప్రియులు ఎక్కువగా చికెన్ తినడాన్ని ఇష్టపడుతారు. ఇంట్లో ఏం కూరగాయలు లేకపోయినా.. సరదాగా ఏదైనా పార్టీ చేసుకోవాలన్నా.. ఆదివారం నాడు మాంసాహారం తినాలన్నా.. కోడి కూర వండాల్సిందే. అయితే ఈ వార్త చికెన్ ప్రియులకు చెడు వార్తే. తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు భారీగా పడిపోయాయి. ధరలు పడిపోవడం శుభవార్తే కదా అని అనుకుంటున్నారా?.. ధరలు తగ్గడానికి కారణం.. పౌల్ట్రీ పరిశ్రమను అంతు చిక్కని వైరస్ వణికిస్తోందట. దీంతో వారం రోజుల క్రితం వరకు రూ.220 పైనే ఉన్న ధరలు.. గురువారం కిలో స్కిన్ లెస్ రూ.195 నుంచి రూ.206, విత్ స్కిన్ రూ.180 నుంచి రూ.190 మధ్య విక్రయిస్తున్నారు. వైరస్ ప్రభావంతో ఆరోగ్యంగా ఉన్న కోళ్లు కూడా ఉన్నట్టుండి చనిపోతుండగా.. పౌల్ట్రీ రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పౌల్ట్రీ పరిశ్రమను హెచ్5ఎన్1 వైరస్ కలవరానికి గురిచేస్తోంది.తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో అంతు చిక్కని వైరస్ పౌల్ట్రీ రైతులను వణికిస్తోంది. పౌల్ట్రీ ఫారాల వద్ద చనిపోయిన కోళ్లు గుట్టలు గుట్టలుగా ఉంటున్నాయి.ఆరోగ్యంగా కనిపించిన కోళ్లు క్షణాల్లో చనిపోతుండడం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఉభయగోదావరి జిల్లాల్లో 15 రోజుల్లో 40 లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయంటే పరిస్థితి ఓ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. తెలంగాణలో ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో ఒక్కో ఫారంలో రోజుకు దాదాపు 10 వేళ కోళ్లు చనిపోతుండడం కలవరపెడుతోంది. పౌల్ట్రీ ఫారాల్లో రోజుకు 0.05 శాతం కోళ్లు అనారోగ్య కారణాల వల్ల సాధారణంగా చనిపోతుంటాయి. కానీ ఇంత భారీ స్థాయిలో కోళ్లు చనిపోతుండడంతో రైతులు గందరగోళానికి గురవుతున్నారు.అత్యధిక సంఖ్యలో కోళ్లు చనిపోతుండడంతో కోడిగుడ్ల ఎగుమతులు భారీగా పడిపోతుం డడంతో పౌల్ట్రీ రైతుల ఆర్థిక పరిస్థితి దిగజారుతోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి నుంచి ఇతర రాష్ట్రాలకు 40కి పైగా లారీల్లో కోడిగుడ్లు ఎగుమతి అవుతుండగా.. ఆ సంఖ్య ఇప్పుడు 25కే పడిపోయింది. దీంతో రానున్న రోజుల్లో ఆ సంఖ్య మరింత పడిపోతుందని భయాందోళనలు రైతులను వెంటాడుతున్నాయి. ఇదిలా ఉండగా.. అంతుచిక్కని వైరస్ సోకి కోళ్లు చనిపోతున్నాయనే వార్తలు జనానికి తెలియడంతో చాలా మంది చికెన్ తినడం మానేశారు. ఈ క్రమంలోనే చికెన్ ధరలు తగ్గాయని వ్యాపారులు అంటున్నారు. వైరస్ కారణంగా కోళ్ల మరణాలతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. వైరస్ ను గుర్తించి వెంటనే నిరోధక చర్యలు చేపట్టాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుం టున్నారు. వైరస్ సోకిన పౌల్ట్రీఫారాల నుంచి శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించినట్లు అధికారులు వెల్లడించారు.

# ఏపీలో ఈ నెలలో 2 వరుస సెలవులు ఎంజాయ్

**అమరావతి :** ఏపీలో ఈ నెలలో రెండు వరుస సెలవులు రానున్నాయి. ఈ రెండు రోజుల పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు తెరచుకోవు. రెండు వరుస సెలవులు రావడానికి ప్రధాన కారణం ఒకటి- మహా శివరాత్రి, రెండు- శాసన మండలి ఎన్నికలు. ఈ రెండూ కూడా ఈ నెల 26, 27 తేదీల్లో రానున్నాయి.మహా శివరాత్రిని పురస్కరించుకుని రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు.. అన్నీ మూతపడతాయి. ఆ మరుసటి రోజే ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా 27వ తేదీని ఏపీ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది.

మహా శివరాత్రికి రాష్ట్రంలోని అన్ని ఆలయాలు ముస్తాబు కానున్నాయి. శ్రీశైలం, శ్రీకాళహస్తి, మహానంది, క్షీరారామం, సోమారామం, అమరేశ్వర స్వామి, అమరలింగేశ్వర స్వామి, కోటప్ప కొండ, యాగంటి,



శ్రీముఖం, భైరవకోన, కోటిపల్లి, కపిలతీర్థం.. వంటి ఆలయాలకు భక్తులు పోటెత్తనున్నారు.ఆ మరుసటి రోజే ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలవుతుంది. గుంటూరు-కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాలు, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఇదివరకే షెడ్యూల్‌ను విడుదల చేసింది. 27వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుంది.దీనికోసం ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ కూడా ఆరంభమైంది. నామినేషన్లను దాఖలు చేయడానికి ఈ నెల 10వ తేదీ వరకు గడువు ఉంటుంది. 11వ తేదీన నామినేషన్ల పరిశీలన చేస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు 13వ తేదీ. 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జిల్లాలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి
# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల బ్యూరో:**-వేసవి కాలం సమీపిస్తున్నందున జిల్లాలో త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నిరంతరంగా నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి, మిషన్ భగీరథ అధికారిలతో కలిసి ఎఈలు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వేసవిలో త్రాగునీటి సరఫరా నిర్వహణ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవికాలంలో జిల్లాలోని ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలోని మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలలోని వార్డులకు అవసరమైన మేరకు త్రాగునీటిని అందించాలని, పైప్ లైన్ల మరమ్మత్తులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేసి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ కార్యక్రమంలో పైప్ లైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానిత నీటిని పరీక్షించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేసవి కాలంలో నీటిని అందించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, త్రాగునీటిని అందించే ఓవర్ హెడ్ ట్యాంక్లను సమయానుసారంగా శుభ్రపరచాలని, మున్సిపల్ పరిధిలోని వార్డులలో ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. గత 3-4 సంవత్సరాలుగా జిల్లాలో త్రాగునీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలతో నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు మేలు
# కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి



:-మరిపెడ :కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని బిసి కులగణ. ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గొప్ప నిర్ణయమని మరిపెడ కాంగ్రెస్ పార్టీ నాయకులు. రవి అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బిసి కులగణన. ఎస్సీ వర్గీకరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం. సంచల నాత్మక నిర్ణయమని.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని మరో. సారి రుజువైంది అని అన్నారు.. సర్పంచ్ ఎన్ని కల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రేవంత్ రెడ్డి, తీసుకున్న నిర్ణయం, బడుగు బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్ద పీట వేశారని తెలిపారు.. పార్టీ కోసం కష్టపడిన వారిని సరైన టైంలో ప్రభుత్వం గుర్తిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పెదల పార్టీ అనంతగిరి రవి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ఏ పార్టీలో ఉన్నారో మీరే తెలుసుకోని మాట్లాడాలని అన్నారు

## ప్రెస్ నోట్:నిరుపేదలను పథకాల పేరుతో బలి తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ములుగు జిల్లా :**. నేడు ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించి ప్రెస్ మీట్ లో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ గారు మాట్లాడుతూ..
ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలంబుట్టాయిగూడెం గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వరరావు గత నెల 23వ తారీకు ప్రజాపాలనలోనే తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగడం జరిగింది. చికిత్స పొందుతూ నిన్న రాత్రి 2 గంటల సమయంలో మృతి చెందడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ ఇళ్లు, సంక్షేమ పథకాలు రావాలంటే ఇంకా ఎంత మంది నిరుపేదలను బలితీసుకుంటుందీ ప్రభుత్వం.రైతుల ఆత్మహత్యలు, ఆటోడ్రైవర్ ల ఆత్మహత్యలు, నిరుద్యోగుల ఆత్మహత్యలు, పథకాల పేరుతో ఇంకా ఎన్ని ఆత్మహత్యలు చూడాలి.ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజాభిప్రాయం సేకరించాలి.ప్రజలకు మేలుచేసేలా ఉండాలని ఆయన సూచించారు ఇది ఖచ్చితంగా ప్రభుత్వ హత్య అని, నిరుపేదల్ని పథకాల పేరుతో బలి తీసుకుంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మంత్రి గారు కూడా చోద్యం చూస్తూ బాధితునిపై స్పందించకపోవడం గమనార్హం, ప్రజలందర్నీ రాగద్వేషాలు లేకుండా అందరికీ సమన్యాయం చేస్తానని ఎమ్మెల్యే గా, మంత్రి గా, ముఖ్యమంత్రి గా, ప్రమాణస్వీకారం చేసిన నాయకులు మీ బాసలు ఏమయ్యాయి.బాధిత కుటుంబానికి నష్టపరిహారంగా కోటి రూపాయలను, కుటుంబానికి అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది.

# గ్రామపంచాయతీలో సమస్యలపై
## సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలి




### - తాగునీటి సమస్య లేకుండా చూడాలి -డిఎల్పిఓ సుధీర్ కుమార్


**పినపాక :**గ్రామపం చాయతీలో ప్రాథమికంగా ఉండే సమస్య లపై సెక్రటరీలు ప్రత్యేక దృష్టి సారించాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ సెక్రెటరీలకు సూచించారు. గురువారం ఆయన పినపాక మండలం లో ఆకస్మికంగా పర్యటించారు. ఎంపీఓ వెంకటేశ్వరరావు తో కలిసి సీతారామపురం గ్రామ పంచాయతీని పరిశీలించారు. గ్రామపంచాయతీలో డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, కంపోస్ట్ ఎరువు తయారు చేసే విధానాన్ని పరిశీలించారు..రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత పంచాయతీలది అన్నారు. అనంతరం సీతంపేట, భూపాలపట్నం గ్రామ పంచాయతీలలో రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరగా బరువు తగ్గాలంటే.. మొలకలు ఇలా చేసుకుని తినండి



**హైదరాబాద్:** మొలకలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి మనలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఇక ఇందులో ఉండే ఫైబర్, ఎంజైమ్‌లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఇదే కాకుండా ఇందులో క్యాలరీలు తక్కువ. ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో పాటు మొలకలలో ఇనుము శాతం కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. ఇది రక్తహీనత సమస్య నివారించడంలో సహాయపడుతుంది. ఇన్ని రకాల ఉపయోగాలు ఉన్నాయి కాబట్టే చాలామంది రోజూ మొలకలు తినడాన్ని డైట్‌లో భాగం చేసుకుంటారు. కానీ, అందరికీ ఇవి రోజూ ఒకే టేస్ట్‌తో తినడం నచ్చకపోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చని బలవంతంగా తింటూ ఉంటారు. అలా కాకుండా మొలకలతో భేల్ రెసిపీ ట్రై చేసి చూడండి. ఈ రుచికి మీరు ఫిదా అయిపోతారు. ఇది రుచికరంగానూ ఉంటుంది. అదే సమయంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.మొలకలతో భేల్ తయారీకి కావాలసిన పదార్థాలు..మొలకెత్తిన పెసరపప్పు- కొన్ని, కాల్చిన వేరుశనగలు- కొన్ని ,చింతపండు బెల్లం కలిపి చేసిన తీపి, పుల్లని చట్నీ- కాస్త, బంగాళాదుంప, పుల్లని చట్నీ-కాస్త, ఉడకబెట్టిన ఉల్లిపాయ- 1, దోసకాయ ముక్కలు, టమాటో-1, దానిమ్మ గింజలు, ,క్యారెట్ తురుము, నిమ్మరసం, ఉప్పు, తాజాగా పొడి చేసిన నల్ల మిరియాలు, సుగంధ ద్రవ్యాలు, కారం పొడి, కొత్తిమీర, ఫైన్ సేవ్మొలకలతో భేల్ తయారీ విధానం..మొలకలు భేల్ తయారు చేయడానికి ఒక రోజు ముందుగా నానబెట్టిన పెసరపప్పును నీటితో వడకట్టి ఒక రోజు కాటన్ గుడ్డలో కట్టి ఉంచండి. మొలకలు కనిపించినప్పుడు మరుసటి రోజు వాటి భేల్ సిద్ధం చేయండి. అప్పటికప్పుడు కావాలంటే మీరు మార్కెట్ నుంచి రెడీమేడ్ మొలకలను కూడా కొనుగోలు చేయవచ్చు. ఇక మొలకలను ఆవిరి మీద ఉడికించి, ఉల్లిపాయ, టమోటా, దోసకాయలను మెత్తగా కోసి భేల్ తయారు చేసుకోండి. తరువాత బంగాళాదుంపలను తొక్క తీసి మెత్తగా కోయాలి. ఇప్పుడు క్యారెట్ తురుము, దానిమ్మ గింజలను రెడీగా పెట్టుకోండి. ఇప్పుడు ఒక పెద్ద పాత్రలో మొలకలు వేసి అందులో అన్ని కూరగాయలను వేయండి. బాగా కలిపిన తర్వాత అన్ని మసాలా దినుసులు, నిమ్మరసం వేసి బాగా కలపండి. తర్వాత చింతపండు బెల్లం కలిపి చేసిన తీపి పుల్లని చట్నీ వేసి బాగా కలపండి. చివరగా వేరుశెనగలు, కొన్ని దానిమ్మ గింజలు వేసి మళ్ళీ కలపండి. సన్నగా తరిగిన సేవ్, కొత్తిమీర ఆకులు, దానిమ్మ గింజలతో గార్నిష్ చేసి సర్వ్ చేయండి.

# ఇకపై జొమాటో పేరు బంద్.. కొత్త లోగో ప్రకటించిన సీఈఓ



**హైదరాబాద్:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇప్పుడు తన పేరు మార్పుని ప్రకటించింది. దీంతో ఈ కంపెనీ ఇప్పుడు జొమాటో నుంచి "ఎటర్నల్ లిమిటెడ్"గా మారింది. ఈ నిర్ణయాన్ని జొమాటో బోర్డు ఆమోదించింది. ఈ విషయంలో దీపిందర్ గోయల్ తన వాటాదారులకు లేఖ రాస్తూ, కొత్త లోగోను ఆవిష్కరించారు.పేరు మార్పు తర్వాతజొమాటో నాలుగు ప్రధాన వ్యాపార విభాగాలు ఇప్పుడు కొత్త పేరుతో అవతరించనున్నాయి. వాటిలో ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో, క్విక్-కామర్స్ విభాగం బ్లింకిట్, లైవ్ ఈవెంట్స్ వెంచర్ డిస్ట్రిక్ట్, కిచెన్ సప్లైస్ యూనిట్ హైపర్ ప్యూర్ ఉన్నాయి. కంపెనీ బోర్డు 2024 డిసెంబర్ 23న ఈ పేరు మార్పును అధికారికంగా ప్రకటించింది. ఈ తేదీకి కొంతకాలం ముందు జొమాటో సెన్సెక్స్‌లో చేరింది. గోయల్ తన లేఖలో వివరించిన ప్రకారం జొమాటో సంస్థను "ఎటర్నల్"గా పిలవడం మొదలుపెట్టింది. జొమాటోను కొనుగోలు చేసిన తర్వాత ఈ సంస్థను అంతర్గతంగా "ఎటర్నల్" అని పిలవడం ప్రారంభించారు. "ఈ నిర్ణయం వెనుక ఉద్దేశ్యం, ఒక కొత్త ప్రయాణం ప్రారంభించడమే" అని గోయల్ పేర్కొన్నారు. జొమాటో గోయల్ లేఖలో, సంస్థ శాశ్వతమైన విధానంలో వ్యవహరించాలనే లక్ష్యంతో "ఎటర్నల్" అనే పేరు పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు.బ్లింకిట్ సంస్థ"జొమాటో ఒక సాధారణ సేవా కోరిక నుంచి పుట్టింది. అయితే ఇది కాలక్రమంలో ఒక వ్యాపారంగా మారింది. ఈ ప్రయాణం నిజంగా ప్రత్యేకమైనదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. అయితే బ్లింకిట్ సంస్థను కొనుగోలు చేసినప్పటి నుంచి జొమాటో సంస్థ "ఎటర్నల్" పేరును తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ఇది బ్రాండ్, యాప్, సంస్థ మధ్య తేడాను గుర్తించడం కోసం అవసరం అయ్యిందన్నారు. కానీ జోమాటో యాప్, బ్రాండ్ పేరులో ఎలాంటి మార్పు ఉండదని ఆయన అన్నారు. ఈ పేరుతోపాటు తమ ప్రస్తుత వ్యాపార విభాగాలను, సంస్థ విలువలను, భవిష్యత్తు దిశను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు.వెబ్ సైట్ కూడా..ఈ పేరు మార్పుతో పాటు సంస్థ వారి కార్పొరేట్ వెబ్‌సైట్‌ను కూడా మారుస్తోంది. ప్రస్తుతం ఉన్న మార్చనున్నామని గోయల్ తెలిపారు. అటుపై జొమాటో స్టాక్ టిక్కర్ కూడానుంచి మారనుంది. కంపెనీ తన అన్ని రికార్డులను, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్, నిర్ణయించింది.

# ఢిల్లీ ఫలితాలపై యాక్సిస్ మై ఇండియా అంచనా ఇదే.. సునామీ సృష్టించనున్న ఆ పార్టీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 06:** న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేస్తోందంటూ ఇప్పటికే దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు స్పష్టం చేశాయి. తాజాగా యాక్సిస్ మై ఇండియా సైతం తన ఎగ్జిట్ పోల్స్ సర్వేలో ఇదే విషయాన్ని సుస్పష్టం చేసింది. అంతేకాదు..ఈ ఎన్నికల్లో ఆ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసుకొంటుందని ప్రకటించింది. ఇంకా చెపాలంటే.. ఈ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సునామీ సృష్టిస్తోందని వెల్లడించింది. బీజేపీ 45 నుంచి 55 సీట్లు కైవసం చేసుకొంటుందని తెలిపింది.ఇక ఓటు షేర్.. 48 శాతం ఉంటుందని పేర్కొంది. ఇక ఆమ్ ఆద్మీ పార్టీకి.. ఈ ఎన్నికల్లో 15 నుంచి 25 సీట్లు మధ్య వస్తాయని చెప్పింది. ఇక ఓటింగ్ షేర్ మాత్రం 42 శాతం ఉంటుందంది. ఇక మిగిలిన కాంగ్రెస్ పార్టీ మాత్రం.. ఒక్క స్థానాన్ని గెలుచుకో వచ్చు లేదా అది కూడా ఆ పార్టీకి దక్కక పోవచ్చని వివరించింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు షేర్ 7 శాతమేనని ఈ సందర్భంగా యాక్సిల్ మై ఇండియా స్పష్టం చేసింది.ఎన్నికల్ ఫలితాల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తే మాత్రం.. దాదాపు 26 ఏళ్ల అనంతరం ఆ పార్టీ మళ్లీ దేశ రాజధాని న్యూఢిల్లీ అసెంబ్లీ వేదికగా అధికారాన్ని కైవసం చేసుకున్నట్లు అవుతోంది. అదీకాక ప్రస్తుత అధికార ఆమ్ ఆద్మీ పార్టీ.. ఓటర్ల కోసం అత్యధిక ఉచిత పథకాలు పేరుతో చాలా హామీలు గుప్పించిందని గుర్తు చేసింది. కానీ పరిపాలనా దుర్వినియోగం, అవినీతి, పౌర మౌలిక సదుపాయాలు ధ్వంసం కావడంతో ఆప్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొంది.ఈ పరిస్థితుల్లో బీజేపీకి 52 శాతం మంది అత్యధిక మద్దతు ఈ ఎన్నికల్లో లభించిందని తెలిపింది. ఇక ఆప్‌కు 47 శాతం మద్దతు లభించగా.. అందులో 26 నుంచి 35 వయస్సు వాళ్లు అత్యధికంగా ఉన్నారని పేర్కొంది. మరోవైపు 2015, 2020లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ గెలుపును మహిళలు ప్రభావితం చేశారని సోదాహరణగా తెలిపింది. అయితే ఈ ఎన్నికల్లో మాత్రం.. ఆ మహిళలంతా బీజేపీకి మద్దతుగా నిలిచారని స్పష్టం చేసింది.ఫిబ్రవరి 5వ తేదీన జరిగిన ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అన్ని సర్వేలు స్పష్టం చేశాయి. కానీ కేకే సర్వే మాత్రం ఆప్ విజయం సాధిస్తుందని తన సర్వే నివేదికలో వెల్లడించింది. ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 8వ తేదీన వెలువడనున్నాయి.

# డబుల్ వర్క్ చేయాల్సి వస్తోంది.. మంత్రి నిమ్మల ఆగ్రహం

**విజయవాడ:** ఏపీ ఇరిగేషన్ ఎన్జీవోస్ అసోసియేషన్ డైరీను మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.గత అయిదేళ్ళ పాలనలో ఇరిగేషన్ శాఖతో పాటు అన్ని వ్యవస్థలనూ వైసీపీ భ్రష్టుపట్టించిందని మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ముఖ్యమంత్రి చేయని విధ్వంసం గత ఐదేళ్లలో జరిగిందన్నారు. డ్రెయిన్స్ , గేట్లు, షట్టర్లు, లాక్స్, రోప్స్ కు గ్రీజు వంటి కనీస మైంటనేన్స్ కూడా చేయలేదన్నారు. గత పాలనలో జరిగిన నష్టాలు పూడ్చుడానికి మంత్రులు, ఉద్యోగులు డబుల్ వర్క్ చేయాల్సి వస్తోందని అన్నారు.ఈ క్రమంలోనే 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేసే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల్లో హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాధాన్యత ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే శక్తి ఇరిగేషన్ శాఖకే ఉందని పేర్కొన్నారు.



# అక్రమంగాతరలిస్తున్న దేశీదారు మద్యం పట్టుకున్న సిర్పూర్ ఎస్సై కమలాకర్



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 06,** :జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరుకు కాగజ్‌నగర్ డిఎస్పీ రామానుజం, కౌటాల సిఐ ముత్యం రమేష్ ఆదేశా నుసారం బుధవారం సిర్పూర్(టి) పోలీసు స్టేషను పరిధిలో మహారాష్ట్ర లోని గోండుబిబ్రి నుండి సిర్పూర్ (టి) మండలానికి మోటార్ సైకిల్ పై అక్రమంగా తరలిస్తున్న 240 దేశీదారు క్వాటర్ బాటిల్స్ ను పట్టుకున్నారు.వీటి విలువ సుమారు 13,500/- ఉంటుంది. గొండుపిప్రి కి చెందిన చంద్ అనే వ్యక్తి ని అందుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి బైక్ ను సీజ్ చేసుకున్నట్లు ఎస్సై కమలాకర్ తెలిపారు.

## ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులు అనుమతించడం దారుణం ఇన్సూరెన్స్ రంగాల్లో విదేశీ పెట్టుబడి 100% విరమించుకోవాలి

**ఐసిఇయు కోదాడ బ్రాంచ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విజయ శంకర్ బెల్లంకొండ కన్నయ్య**



**కోదాడ : ఫిబ్రవరి 07,** : సూర్యాపేట జిల్లా, కోదాడ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులు అనుమతి ఇవ్వడానికి వ్యతిరేకిస్తూ ఐసీఇయూ కోదాడ బ్రాంచ్ అధ్యక్షులు విజయ శంకర్ , ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ కన్నయ్య తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవిత భీమ రంగం లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడును 74% నుంచి 100% పెంచేందుకు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్లో ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇలాంటి నిర్ణయాలను వెంటనే విరమించుకోవాలని లేని పక్షంలో జీవిత బీమా రంగంలో పనిచేసే ఉద్యోగులు నిరసన కార్యక్రమాలతో పాటు పోరాటాలు ఉంటాయని, ఇన్సూరెన్స్ రంగంలో దీర్ఘకాలిక కాంట్రాక్టులు అమలుపరిచే నమ్మకమైన స్థితిలో ఉండాలని, ఈ రంగంలో 100% ఎఫ్డిఐ లు ఉండటం ప్రమాదకరమని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఇలాంటి పెట్టుబడులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఐసిఇయు కోదాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు ఆర్ శ్రీనివాస్,రామకృష్ణ కరుణ, రవికుమార్, ప్రసాద్, శివ, ఉపేందర్, నాగ శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ డైరీని ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి ప్రణిత



**ఆదిలాబాద్ : ఫిబ్రవరి 6,** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 2025 వ సంవ త్సర డైరీ ని జిల్లా విద్యాధికారి ప్రణిత ఆవిష్క రించారు. ఈ సందర్భగా ప్రణిత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం పాటుపడుతుందని తెలిపారు. దేశంలోనే మొట్ట మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణ కొరకు అన్ని విద్యార్థి సంఘాలు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గేడం కేశవ్ జిల్లా నాయకులు రమేష్, శైలజ, వైశాలి, పూజ, మౌనిక, శారద, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది: యాతాకుల ప్రమోద్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన యాతాకుల ప్రమోద్



**ఎల్బీనగర్: ఫిబ్రవరి 06:**ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డిని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్ ఆధ్వర్యంలో టీ పీసీసీ కో-ఆర్డినేటర్ యాతాకుల ప్రమోద్ కుమార్ కలిసి ధన్యవాదాలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదమే నిదర్శనమి అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా, కొందరు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలకు పాల్పడినా కాంగ్రెస్ పార్టీని ఏం చేయలేరని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎస్సై పసుపులేటి మదు



**గుర్రంపోడు : ఫిబ్రవరి 6** :గుర్రంపోడునల్గొండ జిల్లా పోలీసు శాఖ వారి ఆధ్వర్యలో 'మిషన్ పరివర్తన్- యువతేజం' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను గురువారం గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మదు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత దృఢంగా తయారవడానికి, మానసీకొల్లాసానికి ఎంతగానే ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటీ సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు

# ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కుల దురంహంకార హంతకులను కఠినంగా శిక్షించాలి

**బంటి కుటుంబానికి రక్షణ కల్పించాలి**

**ప్రభుత్వం బంటి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి**



**సూర్యాపేట : ఫిబ్రవరి 6,** : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన దళిత యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని కుల దురంహకార హత్య చెసిన నిందితులను కఠినంగా శిక్షించడం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఇటీవల కుల దురహంకార హత్యకు గురైన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటి కుటుంబాన్ని పరామర్శి ంచడానికి ఈరోజు సూర్యాపేటలోని వారి ఇంటికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పేరుతో హత్య గావించబడ్డ బంటి కుటుంబాన్ని నేటి వరకు జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలు పరామరి ్శంచకపోవడం సరైనది కాదన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ చేశామని చెబుతున్న పోలీసులు బంటి హత్యగా వింపబడ్డ నాలుగు రోజుల తర్వాత వారి స్వగ్రామం తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో బైక్ పై వచ్చి రెండు కోట్లు ఇస్తాము కేసు విత్ డ్రా చేసుకోండి లేకపోతే నిన్ను నీ కోడల్ని చంపేస్తామని బంటి తండ్రిని బెదిరింపులు చేసిన దానిపై నేటికీ ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం సరికాదని అన్నారు. బంటి హత్య కేసును పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మూడు నెలల్లో సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్టు చేసి రిమాండ్ చేసిన నిందితులే కాకుండా మరికొంతమంది హస్తం కూడా బంటి హత్యలో ఉందని కుటుంబ సభ్యులు తెలుపుతున్నారని వెంటనే వారిని గుర్తించి అరెస్టు చేయాలని అన్నారు. అట్రాసిటీ చట్ట ప్రకారం కేసు నమోదైన తర్వాత 25% నష్టపరిహారం బాధితులకు ఇవ్వాల్సి ఉండగా ఈరోజు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వస్తున్నారని తెలుసుకొని ఉదయం చెక్కు అందజేశారని ఇది సరైన విధానం కాదని అన్నారు. దళిత యువకుడి హత్య కేసు విషయంలో జిల్లా అధికారులు చిత్తశుద్ధితో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో హత్యకు గురైన బంటి కుటుంబానికి అట్రాసిటీ చట్టప్రకారం వర్తించే నష్టపరిహారం కాకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బంటి భార్యా భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆరు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించాలని అన్నారు. బంటి ఇంటి వద్ద పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని తెలిపారు. బంటి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ అన్ని దళిత సామాజిక సంఘాలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తలవల్ల హస్సేన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు మాల మహానాడు జిల్లా నాయకులు వీర్గాల వేణు,కట్టా సైదులు కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ యాదగిరి నాయకులు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడు సీఎం రేవంత్ రెడ్డికి తగుళ్ల సర్వయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసిన ఎస్సీ బీసీ కాంగ్రెస్ నాయకులు



**గుర్రంపోడు,: ఫిబ్రవరి 6 :**శాసనసభలో కుల గణన ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని హర్షిస్తూ గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దృష్టితో కుల గణన చేపట్టారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పించి వారి అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరకొండ వైస్ కమిటీ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీపీ చలమల జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, బీసీ సంఘం అధ్యక్షులు, రావుల సైదులు గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త నాగరాజు,పిఎసిఎస్ చైర్మన్ చలమల యాదవ రెడ్డి, మండలి లింగయ్య,బొమ్మ శ్రీనివాస్, రావుల భాస్కర్, వెంకట్ రెడ్డి, షేక్ మదర్స, వెలుగు యాదయ్య, శ్రీను, విజయ్, చిరంజీవి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముసంగి గ్రామంలో రాష్ట్ర ఎడ్ల పందేలను ప్రారంభించిన గోలి వెంకటేశ్వర్లు



**గుర్రంపోడు: ఫిబ్రవరి 6,** :గుర్రంపోడు మండలం ముసంగి గ్రామంలో గురువారం రోజున శ్రీ పార్వతీ జడల రామలింగస్వామి జాతర మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్ల పందెం పోటీలు గోలి వెంకటేశ్వర్లు ఆధ్వర్య ంలో ముసంగి గ్రామ దాతల సహకారంతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎడ్ల పందాలను గోలి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు ప్రారంభించారు.రాష్ట్రస్థాయి తెలంగాణ ఎడ్ల పందెం పోటీల్లో ఆరు జతలు పాల్గొన్నాయి. ప్రత్యేక ఆకర్షణగా కోదాడ శాసన సభ్యురాలు నల్లమల పద్మావతి రెడ్డి ఎడ్ల జతలు నిలిచాయి. హనుమాన్ టాక్టర్స్ సోలిస్ డీలర్ నర్సిరెడ్డి, మేనేజర్ కంసాని ఈదయ్య గౌడ్, మల్లె పెల్లి షో రూమ్ వారు, సొలిస్ కంపెనీ ట్రాక్టర్ తో బండ గుంజుటకు సహకరించారు. ఈ కార్యక్రమంలో గోలి శివకుమార్ గోలి మల్లికార్జున్ ప్రవీణ్, గ్రామ ప్రజలు,రైతులు,యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబా పూలే చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు చేపట్టిన పోలిసులు



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :,ఫిబ్రవరి 06** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలకేంద్రంలోని జ్యోతిబా పూలే చౌరస్తా వద్ద పోలిసులు వాహనాలుతనిఖీ చేపట్టారు. ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కల్గి ఉండాలని,మైనర్లకు తల్లి దండ్రులు వాహనాలు ఇవ్వరాదనీ సూచించారు. నంబర్ ప్లేట్లు లేకుండా, మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు..

## ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ బహుమతులను అందజేసిన ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు



**నర్సంపేట: 6 ఫిబ్రవరి :**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో జనవరి 25 నుండి జనవరి 28వరకు నిర్వహించిన జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించినవంటి ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సంధర్భంగా జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా, అతిథిగా కళాశాల ఓ ఎస్ డి చంద్రశేఖర్ రెడ్డి, ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ: ఏబీవీపీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ ఖేలో భారత్ క్రీడలను నిర్వహించడం జరిగిందని, ఏబీవీపీ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లను ఆదర్శంగా తీసుకుని గత 76 ఏళ్లుగా నడుస్తుందని అన్నారు. నేటి కాలంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువకులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ, అలాగే విద్యార్థులు క్రీడలకు మరియు కళాశాలలకు దూరం అవుతున్నారని మాట్లాడారు: ఏబీవీపీ నిరంతరం విద్యార్థులను, యువతను దేశం కోసం పనిచేసే విధంగా జాతీయా వాదులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా చేసుకొని పని చేస్తుందని అన్నారు.విద్యార్థులు అందరూ ఏకమై దేశ విద్రోహ శక్తులను తరిమి కొట్టాలని విద్యార్థులకు సూచించారు.అలాగే జీవితంలో గెలుపు ఓటములు సహజం అని చిన్న చిన్న విషయాలకు, పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తొందరపడి నిర్ణయాలు తీసుకొని ప్రాణాలు తీసుకోవద్దని అన్నారు.అనంతరం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, జయముఖీ కలశాల కార్యదర్శి ప్రణయ్, కార్యకర్తలు ప్రదీప్, సాయి కృష్ణ, అభిరామ్, రాకేష్ రెడ్డి, క్రీడాకారులు సాయి పవన్, సాయి వివేక్, ప్రదీప్, పరుషురాం, కర్ణ, కలశాల ఫిజికల్ డైరెక్టర్ వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక**

**వరంగల్ : ఫిబ్రవరి 6,** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా



ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసు కోవా లని దుర్వినియోగం చేయ కూడదని అవసరమైన సమా చారం మేరకే ప్రభుత్వ కార్యా లయాల్లో సమాచారం తీసుకో వాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్చందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించాలి

దేశ జనగణలో కులగణన జరపాలి
బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్.



**కరీంనగర్, ఫిబ్రవరి 06** ఈ పార్లమెంట్ సమావేశంలో బీసీలకు 50 శాతం చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, దేశ జన గణనలో కుల గణన దేశవ్యాప్తంగా జరపాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ భారత దేశములో ప్రజలందరికీ జాతి కుల, వర్గ,లింగ వివక్ష లేకుండా సమానత్వాన్ని సమాన హక్కులను కల్పిస్తామని హామీ ఇచ్చి కేంద్రంలో సగానికి పైగా ఉన్న ప్రజల జీవన ప్రమాణాలను పెరగకుంటే ఎప్పటికీ అభివృద్ధి సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.సామాజిక న్యాయం సమగ్ర అభివృద్ధి జరగాలంటే అన్ని రంగాల్లో సంపదలో వికేంద్రీకరణ జరగాలని దేశంలో జంతు గణనలతో పాటు అన్నింటిని లెక్కలు తీయాలని సగానికి పైగా ఉన్న బీసీ కులగణన లెక్కలు తీయమంటే కేంద్ర ప్రభుత్వ%శీ% కుంటి సాకులుచెబుతూ సాంకేతిక లోపాలు వస్తాయని చెబుతుందని కానీ అది ఏ మాత్రం నిజం కాదని అన్నారు. బీసీ కుల గణన చేసి విద్య ఉపాధి రంగాలలో మేమెంతో మాకంత వాటా కల్పించాలని పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 50 శాతం చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో వెంటనే నిధులు కేటాయించి బీసీలను ఆదుకోవాలని , కుల వృత్తి పని చేసుకునే బీసీలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బుచ్చన్న ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో గురువారం కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య కోశాధికారి పైడిపల్లి రాజు, నాయకులు గోదారి లక్ష్మణ్, అల్లపు రాజు, శ్రీనివాస్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడటం కాంగ్రెస్ కే సాధ్యం

- వర్గీకరణను సాకారం చేసిన సీఎం
- రేవంత్ సహా అమాత్యులకు అభినందనలు
- వర్గీకరణతో నెరవేరిన మాదిగల కల

**కరీంనగర్/మానకొండూర్, ఫిబ్రవరి 06:** ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణను కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కాంగ్రెస్ ప్రజా పాలన ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా, నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గురువారం నగరంలో అంబేద్కర్ చౌరస్తా నుండి జగ్జీవన్ రామ్ చౌరస్తా వరకు నిర్వహించిన కృతజ్ఞతా ర్యాలీలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం, జిల్లా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి అరుణ్, లింగంపల్లి బాబు తదితరులు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది, తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. అంతే కాకుండా తాజా కాంగ్రెస్ వల్ల ఎస్సీ వర్గీకరణ సాధ్యపడిందన్నారు. మూడు దశాబ్దాలుగా మాదిగలు ఎదురు చూస్తున్న వర్గీకరణ కలను రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేయగలిగిందన్నారు. ఏళ్ల నాటి వర్గీకరణ పోరాటానికి తెరదించుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అన్నిపక్షాలు మద్దతు తెలపడం సంతోషకరమన్నారు. సుదీర్ఘకాలంగా సాగుతున్న వర్గీకరణ పోరాటంలో ఎంతోమంది అసువులు బాసారని, వర్గీకరణ వల్ల ఎవరి వాటా ఎంతో తేల్చుతామని చేవెళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే లు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు కవ్వంపల్లి ధన్యవాదాలు తెలిపారు.

**- వర్గీకరణకు కాషాయ రంగు పులుముద్దు**

వర్గీకరణకు మందకృష్ణ మాదిగ కాషాయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారని, అందులో భాగంగానే ఆయన కాషాయం పార్టీ వైపు అడుగులేయడం కొంత ఆందోళన కలిగించిందని, అయితే ఈ క్రమంలోనే వర్గీకరణకు ఇరు సభల ఆమోదం పొందాయన్నారు. 1994 నుంచి మాదిగల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించడమే కాకుండా గౌరవిస్తామని, ఆయన పోరాటాలకు కవ్వంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల జనాభా దామాషా ప్రకారం 11 శాతం వరకు రిజర్వేషన్ కొంతమంది కోరుతున్నారని, 2026 లో జనాభా లెక్కల ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టి ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, సబ్ కమిటీలో సభ్యులుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులతోపాటు రాష్ట్ర మంత్రివర్గ సభ్యులకు, యావత్ దళిత జాతిపక్షాన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. మాట తప్పిన బీ ఆర్ ఎస్ దళితుడిని జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పిన పార్టీ బి ఆర్ ఎస్ అని ఆయన విమర్శించారు. 30 ఏళ్ల పోరాటం తర్వాత మాదిగల మాదిగ ఉపకులాల పోరాటం ఫలించిందని, ఇక అన్ని దళిత జెండాలు కాంగ్రెస్ పార్టీ గొడుగు కిందనే పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్ నాయక్, కట్ల రామచందర్, సముద్రాల అజయ్, జీడి రమేష్, పోతారపు సురేందర్, దీకొండ శేఖర్ ,హస్తపురం రమేష్, మారంపల్లి లక్ష్మీనారాయణ, గాలి అనిల్ కుమార్, హస్త పురం తిరుమల ,కాంపల్లి కీర్తి కుమార్, అహ్మద్ అలీ ,గజ్జల ఆనంద్, కుర్ర పోచయ్య, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,పులి ఆంజనేయులు గౌడ్ ,విక్టర్, రాచకొండ ప్రభాకర్, సలీముద్దీన్, పులి కృష్ణ, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, సిరిపురం నాగప్రసాద్ ,షబానా మహమ్మద్, హనీఫ్, జ్యోతి రెడ్డి, పెద్ది గారి తిరుపతి, బోనాల మురళి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారం

- ప్రశ్నించే గొంతుకలు కాదు - పరిష్కరించే నాయకులు కావాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**సిరిసిల్ల, ఫిబ్రవరి 06 :** కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యలు పరిష్కారం అవుతాయని కరీంనగర్, అదిలాబాద్- నిజామాబాద్- మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి వూటుకూరి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కళాశాల మైదానం , బతుకమ్మ ఘాట్, కార్గిల్ లేక్, ఇంద్ర పార్క్, రాజీవ్ నగర్ స్టేడియంవాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టబద్రుల ఎమ్మెల్యే ప్రచారంలో భాగంగా తాను ఉమ్మడి నాలుగు జిల్లాలలో పర్యటించడం జరిగిందని,చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని తన పర్యటనలో వచ్చిన సమస్యలు ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటన్నిటి పరిష్కరిస్తానని పేర్కొన్నారు. పట్టభద్రులకు ప్రశ్నించే గొంతులు అవసరం లేదని సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న నాయకులు కావాలని వెల్లడించారు. విద్యారంగ సమస్యలపై అవగాహన ఉన్న తనకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను యువత ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలోనే నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చి వారికి భరోసా కల్పించారని.. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు తాను కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ యాజమాన్య కళాశాల ప్రతినిధి ఊటుకూరు రవీందర్ రెడ్డి గారు, రాజన్న సిరిసిల్ల జిల్లా వీఎన్నార్ టీం ఇంచార్జ్ మాసం రత్నాకర్ పటేల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, వేల్పుల తిరుపతిరెడ్డి, వివిఎన్ఆర్ టీం సభ్యులు సభ్యులు ఆనందం, కనపర్తి జగదీశ్వర్, తోపుల శ్రీనివాస్, సుద్దాల శ్రీనివాస్, రాజు, మల్లేశం, మడుపు ప్రవీణ్ రెడ్డి, యేసు రత్నం, గోనె ఎల్లప్ప, కల్లూరు చందన తదితర నాయకులు పాల్గొన్నారు.

# హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 06 :** తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ పరిధిలోని హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ సిఐటియు జిల్లా కార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎడ్ల రమేష్ కార్మికులతో కలిసి ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి సోదర పారిశ్రామిక రంగం రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గట్టు సతీష్ తోపాటు నాయకులు మద్దతుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎడ్ల రమేష్ మాట్లాడుతూ హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఉద్యోగులు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం స్ఫూర్తిదాయకము. 2025 ఏప్రిల్ ఒకటి నుండి నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వము పూనుకోవటం జరుగుతున్నది. ఈ లేబర్ కోడ్స్ రద్దు కోసం నిరసన కార్యక్రమాలు 2025లో తీవ్రతరం చేయాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నది. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో కూడా కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసినది ఫిబ్రవరి 5వ తేదీన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్ పరిశ్రమల్లో కూడా కనీస వేతన సవరణ చేయక 14 సంవత్సరాలు అవుతున్నది. షెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు కనీస వేతనాల జీవోలను సవరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఉన్నది. పారిశ్రామిక రంగ కార్మికులు ఈ జిల్లాలో హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఉద్యోగులు ముందు భాగాన నిలబడి కార్మిక వర్గానికి దిక్సూచిగా నిలబడాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మరో పారిశ్రామిక విభాగం రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ నాయకులు పాల్గొనడం కార్మికుల ఐక్యతకు నిదర్శనం. రాబోయే రోజుల్లో జిల్లాలోని పారిశ్రామిక రంగ గ్రానైట్ ఇండస్ట్రీ, సీడ్ అండ్ రైస్ మిల్స్ ఇండస్ట్రీ ,ఫీడ్ ఇండస్ట్రీ మిల్క్ ప్రొడక్షన్ కంపెనీలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మడిపల్లి మహేందర్,కోశాధికారి పోలు సంపత్, ఉపాధ్యక్షులు గుమ్మడి మహేందర్, రాగుల తిరుపతి, దుడ్డేల సమ్మయ్య, రాకం అశోక్ ,సహాయ కార్యదర్శి వెంకటరమణ, సల్ల పవన్ ,గంప మధు, కాసర్ల రాజు, కార్యవర్గ సభ్యులు కొత్త రాజు, గురు భూషణ్,

# జగన్‌వి ఉత్తర కుమార ప్రగల్భాలు

## 30 ఏళ్లు అధికారం అంటూ పగటి కలలు
## మండిపడ్డ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది

**కడప,ఫిబ్రవరి6:** మళ్లీ అధికారంలోకి వస్తాం.. జగన్ 2.0 వేరుగా ఉంటుంది.. ఈసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్లు మనదే పాలన ఉంటుందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఎదురుదాడి చేశారు. వైఎస్ జగన్ ప్రతిపక్ష హోదా కోల్పోయారు. 30 ఏళ్ల నా పాలన, 175 /175 ఎమ్మెల్యే, 25/25 ఎంపీలు అనే వారు అంటూ ఎద్దేశా చేశారు.. ఇక, ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోబోతోంది.. ఇక, ఏపీలో వికసిత భారత్ ద్వారా నీకు రాజకీయం లేకుండా చేస్తాం అంటూ హెచ్చరించారు.. నా వెంట్రుక కూడా పికలేరు అనుకుంటున్నారు.. అయితే, అభివృద్ధి ద్వారా నీకు భవిష్యత్ లేకుండా చేస్తాం అన్నారు.. నేను బటన్ నొక్కా.. బటన్ నొక్కా అని చెబుతున్న జగన్.. బటన్ నొక్కి ప్రజలకు బటర్ మిల్క్ ఇచ్చాడు అంటూ సెటైర్లు వేశారు.ఇక, వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో గుండెపోటు అన్నారు.. వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వెళ్తే అడ్డుకున్నారు.. వైఎస్ జగన్ రెప్పకు దెబ్బతగిలితే అది హత్య, మీ చిన్నాను హత్య చేస్తే కనపడదా..? అంటూ నిలదీశారు ఆదినారాయణరెడ్డి.. జమ్మలమడుగులో మా గ్రామానికి చెందిన వ్యక్తి ఎదో చేస్తే అది నేను చేశాను అట? అసాంఘిక కార్యకలాపాలు చేయించే వ్యక్తిని చెప్పుతో కొడతా.. అంటూ హెచ్చరించారు.. నేనే పోలీసులులను అదేశించా? అసాంఘిక కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరాను అన్నారు.. నా కార్యకర్తలకు ఉద్యోగాలు కోసం పోరాడుతున్నాను.. అంతే తప్ప నేను పరిశ్రమలకు పెట్టే వారికి వ్యతిరేకంగా పని చేయలేదని స్పష్టం చేశారు..

# షబే బరాత్ కు ప్రభుత్వం ద్వారా సౌకర్యాలు కల్పించండి

- అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ కు ఎంఐఎం నేతల వినతి పత్రం



**కరీంనగర్, ఫిబ్రవరి 06**

పవిత్ర షాబాన్ మాసం సందర్భంగా ఈనెల 13న నిర్వహించుకునే షబే బరాత్ జాగ్నేకి రాత్ ( పవిత్ర జాగారం) కు సంబంధించి, ముస్లిం స్మశానవాటికలలో వద్ద సకల ఏర్పాట్లు చేయాలని, నగరంలోని అన్ని మస్జిదుల వద్ద, ప్రభుత్వం ద్వారా చేయాల్సినటువంటి ఏర్పాట్లపై కరీంనగర్ ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ నాయకత్వంలో నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ వేణుమాధవ్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఎంఐఎం పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ కు షబేబరాత్ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై వినతి పత్రాన్ని సంబంధిత అధికార యంత్రాంగానికి అందజేసినట్లు పేర్కొన్నారు. ఖబ్రస్థాన్ లలో స్ట్రీట్ లైట్స్ ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు మసీదుల వద్ద లైటింగ్ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, నాయకులు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్, సాజిద్, మాజిద్ హుస్సేన్, సాజిద్ మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మైనార్టీ మోర్చ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ చిత్రపటాలకు పాలభిషేకం

- దేశంలోని అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్ ...
- 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు వేతన జీవులకు గొప్ప వరం...
- మైనారిటీ సంక్షేమం కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరం...
- బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్..

**కరీంనగర్, ఫిబ్రవరి 06** : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మైనార్టీ మోర్చా జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి.సమీపర్వెజ్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన మైనార్టీ



మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూకేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, ముఖ్యంగా వేతన జీవులకు గొప్ప వరం లాంటిదన్నారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీనుంచి మినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కస్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనిచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను పేద మధ్యతరగతి ప్రజలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే, ముఖ్యంగా మైనారిటీ సంక్షేమం అభివృద్ధి కోసం 3350 కోట్లు కేటాయించడం సంతోషకరమని, చారిత్రకమైన బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్, ప్రధాని మోదీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బలబ్బీర్ సింగ్, పార్లమెంట్ ఇంచార్జ్ మహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజుద్దీన్, మొహమ్మద్ సిద్ధిక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సైజాద్, మొహమ్మద్ సమీ, సాబీర్,ఫసి, సైద్, బిజెపి రూరల్ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అఫ్రోజ్, రవీందర్ పాల్ సింగ్, రాజ్ పాల్ సింగ్, ఇందర్ జిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన
# బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య.

- ఉద్యోగ , ఉపాధ్యాయల వ్యతిరేక ప్రభుత్వాలుగా బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లు....
- జీతాలు తప్ప ఏ సౌకర్యాలు పొందలేని స్థితిలో ఉద్యోగ ఉపాధ్యా యులు
- ఎమ్మెల్సీ బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు అవకాశం ఇచ్చారు.. ఒక్కసారి బీజేపీ కి అవకాశం ఇవ్వండి...



**కరీంనగర్, ఫిబ్రవరి 06 :** కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపా ధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయు లు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాదు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు. అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది.

### విద్యార్థుల పట్ల మరణ శాపాలుగా మారుతున్న ప్రైవేట్ స్కూల్ లు

## విద్యార్థి కోరమోని నీరజ్ మృతి విషాదాకరం



**తల్లి తండ్రుల కు పూడ్చలేని తీరని లోటు**
**శాస్త్ర స్కూల్ యాజమన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి**
**యెంకనోళ్ళ వెంకటేష్"బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**షాద్ నగర్ ఫిబ్రవరి06:** బుధవారం షాద్ నగర్ పట్టణంలోని శాస్త్ర ప్రైవే ట్ స్కూల్ లో ఆత్మహత్య చేసుకున్న కొర మోని నీరజ్ మృతి చాలా విషాదాకరమని ఎంతో భవిష్యత్తు కల్గిన నీరజ్ పిన్న వయసులోనే మృతి చాలా కలిచివేసింది అని ప్రైవేటు స్కూల్ లు ర్యాంకుల పేరుతో, పిల్లలను మానసికంగా ఒత్తిడికి గురిచేస్తూ, స్కూల్ రిపిటేషన్ కోసం విద్యార్థుల భవిష్యత్తు లతో విద్యార్థులపై స్కూల్ యాజమాన్యాలు కఠినమైన నిబంధనలు విద్యార్థులు మానసికంగా కృంగిపోయి, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు చాలా చూస్తున్నాం. ప్రైవేట్ స్కూల్ లు విద్యార్థుల పట్ల మరణ శాపాలుగా మారాయని తెలిపారు.ప్రైవేట్ స్కూల్ లు కాలేజీల పైన ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆయన అభిప్రయపడ్డారు. నీరజ్ మృతికి కారణమైన షాద్ నగర్ లోని శాస్త్ర ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పై పోలీసులు హత్యా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చదువు పేరుతో వ్యాపారం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు స్కూల్ లను కాలేజీలను కట్టడి చేస్తూ, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని.జీవితంలో ఎంతో ఉన్నతంగా ఎదగాలని ఆశపెట్టుకున్న తల్లి తండ్రులకు తీవ్ర శోకాని మిగిల్చిన, షాద్ నగర్ లోని శాస్త్ర ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కోరమోని నీరజ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి తల్లితండ్రులకు పుత్ర శోకం పూడ్చలేనిది అని పేర్కొన్నారు.కోరమొని హరి భూషణ్ వారి కుటుంబ సభ్యులకు బీజేపీ పార్టీ తరపున ఆయన కుమారుడి మృతి పైన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని కోరుతూ, వారికి బీజేపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




**మద్దూరు, (ఫిబ్రవరి 06) :** మద్దూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర ఈరోజు ఉదయం 11:30 గంటలకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఉంటుందని మద్దూర్ తహసిల్దార్ మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బాల నగర్ గురుకుల పాఠశాలలో బాలిక మృతి

**బాలిక మృత దేహాన్ని పరిశీలించిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**
**బాలిక ఆత్మహత్య చేసుకునే వరకు ఏం చేస్తున్నారంటూ హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి**
**బాలిక మృతి చాలా బాధాకరమన్న గోలి శ్రీనివాస్ రెడ్డి**



**షాద్ నగర్ ఫిబ్రవరి 06:**బాలనగర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న వెల్దండ మండలం చుక్కనపల్లి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ఆరాధ్య మృతి చెందడం చాలా బాధాకరమైన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.. బాలిక మృతి చాలా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా బాల్నగర్ లో మృతి చెందిన విద్యార్థిని మృతదేహాన్ని ఆయన పరిశీలించారు.అనంతరం హాస్టల్ వద్దకు వెళ్లి ఆత్మహత్య చేసుకున్న గదిని పరిశీలించారు. హాస్టల్ సిబ్బందితో మాట్లాడారు.. విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకునే వరకు సిబ్బంది ఏం పని చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.. విద్యార్థినులను కన్నబిడ్డలాగా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు.. బాలిక ఆరాధ్య మృతి పై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డీఎస్పీ వెంకటేశ్వర్ల కు గోలి శ్రీనివాసరెడ్డి సూచించారు. బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వీరితో పాటు మహబూబ్ నగర్ డి ఈ ఓ ప్రవీణ్ కుమార్,డి ఎస్ ప్రసాద్, బాలానగర్ రూరల్ సీఐ, ఎస్సై, యువసత్తా లక్ష్మన్, పెంటనోళ్ల నర్సింహా సుధీర్ కాట, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఎస్సి వర్గీకరణ చేసిన కాంగ్రేస్

### ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**-ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్**



**-మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 4 వ తేదీన శాసనసభ సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం చేసిన కాంగ్రెస్ ప్రభు త్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంబేద్కర్ కి పూలమాల వేసి,తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చడం జరిగింది.ఈసందర్భంగా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఆకాంక్ష నెరవేరిందని,కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం తెచ్చిన పార్టీ అని,తెలంగాణ ఇచ్చిన పార్టీ అని,కులగణన చేసిన పార్టీ అని,ఎస్సి వర్గీకరణ చేసిన పార్టీ అని కొనియాడారు.దళితులు అందరూ సమానమని అన్నా తమ్ముళ్ల వాటాలు మాత్రమే పంచు కున్నామని తెలిపారు.ఈవర్గీకరణకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి,ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి, కో చైర్మన్ దామోదర రాజనర్సింహ కి, సభ్యులు శ్రీధర్ బాబు కి,పొన్నం ప్రభాకర్ కి,సీతక్క కి,ఎంపీ మల్లు రవి కి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రనాయక్ కి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్య్రక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురుగు రంగన్న,సీనియర్ నాయకులు ఏకుల రవీం దర్,కురవి మం డలం యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్, పడిశాల వెంకన్న,సిరిపురం వీరన్న, మీ సాల సురేష్, పుచ్చకాయల మధు,నమిల ప్రసాద్, గుంజ హనుమంతు, రాయల నరేష్,ఇరుగు శ్రీ ను,దుడ్డేల సుభాష్, దళపతి,అర్వపల్లి అజయ్,కోడూరి అనిల్,కందిపాటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన రోడ్లు మరమ్మతులకు 30 కోట్లు మంజూరు




**6/2/2025/ నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం** :ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయంగా డాక్టర్ వాకిటి శ్రీహరి,అహర్నిశలు శ్రమిస్తున్నారని, అందులో భాగంగానే తాజాగా మఖ్తల్ నియోజకవర్గంలో నూతన రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం 30 కోట్ల 73 లక్షల నిధులు మంజూరు చేయించారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ... మఖ్తల్ నియోజకవర్గంలో తాజాగా నూతన బీటీ రోడ్ల కోసం 15 కోట్లు, ఇతర చోట్ల రోడ్ల మరమ్మతుల కోసం 15 కోట్ల 73 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. నూతన బీటీ రోడ్ల వివరాల్లోకి వెళితే... మాగనూరు మండల పరిధిలో మాగనూరు నుంచి అచ్చంపేట్ వరకు 4 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 3 కోట్ల 80 లక్షలు, క్రిష్ణ మండల పరిధిలో క్రిష్ణ ఘాట్ నుంచి గుర్జాల్ గ్రామానికి 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 2 కోట్ల 40 లక్షలు, ఉట్కూర్ మండల పరిధిలో బిజ్వార్ నుంచి కొత్తపల్లి మీదుగా ధన్వాడకు 2 కిలో మీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి కోటి 90 లక్షలు, నర్వ మండల పరిధిలో నర్వ నుంచి జక్కన్న పల్లి గ్రామానికి 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి 2 కోట్ల 90 లక్షలు, అమర్ చింత మండల పరిధిలో చంద్రఘడ్ స్టేజి నుంచి నందిమల్ల వరకు 1.85 కిలోమీటర్ల నిర్మాణానికి కోటి 40 లక్షలు, జెడ్పి రోడ్డు నుంచి ధర్మాపూర్ వరకు 2.52 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 2 కోట్లు, ఆత్మకూరు మండల పరిధిలో వీర రాఘవపూర్ నుంచి పామపురం వరకు 0.70 కిలోమీటర్ల బిటి రోడ్డు నిర్మాణానికి 60 లక్షల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. మొత్తం నియోజవర్గ పరిధిలో 16.07 కిలోమీటర్ల బీటీ రోడ్ నిర్మాణానికి 15 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇక రోడ్ల మరమ్మత్తుల విషయానికొస్తే.. మక్తల్ మండల పరిధిలోని కాచ్ వార్ నుంచి ఎడివెల్లి గ్రామం వరకు 3.60 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు 2 కోట్ల 34 లక్షలు, ముష్టిపల్లి నుంచి అనుగొండ గ్రామం వరకు ఒక కిలోమీటర్ రోడ్ మరమ్మత్తు కోసం 65 లక్షలు, నర్వ మండల పరిధిలో పిడబ్ల్యుడి రోడ్డు నుంచి లంకాల మీదుగా నర్వ వరకు 7 కిలోమీటర్ల రోడ్ల మరమ్మత్తు కోసం 4 కోట్ల 55 లక్షలు, మాగనూరు మండల పరిధిలో కొల్పూరు గ్రామం నుంచి ముడుమాల్ గ్రామం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కోసం 2 కోట్ల 60 లక్షలు, అమరచింత మండల పరిధిలో నందిమల్ల నుంచి మిట్ట నందిమల్ల గ్రామం వరకు 6.80 కిలోమీటర్ల రోడ్డు మనమ్మత్తు కోసం 4 కోట్ల 42 లక్షలు, ఆత్మకూరు మండల పరిధిలోని పిడబ్ల్యుడి రోడ్డు నుంచి మేడిపల్లి వరకు 1.80 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు కోసం కోటి 17 లక్షలు మంజూరయ్యాయని... మొత్తంగా నియోజవర్గ పరిధిలో 24.20 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతుల కోసం 15 కోట్ల 73 లక్షలు మంజూరైనట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. మొత్తం మీద మఖ్తల్ నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా అన్ని మండలాల్లో నూతన బీటీ రోడ్లు, రోడ్ల మరమ్మతుల కోసం 30 కోట్ల 73 లక్షల రూపాయలను ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, మంజూరు చేయించారని, కేవలం ఏడాదిలోనే నియోజవర్గంలో రహదారుల కోసం దాదాపు 100 కోట్ల వరకు నిధులను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి దక్కుతుందని అన్నారు. గతంలో రహదారుల కోసం ఇంత పెద్ద ఎత్తున నిధులు ఎప్పుడు మంజూరు కాలేదని స్పష్టం చేశారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలన్నదే ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారి ధ్యేయమని, పదవి కాలం పూర్తయ్యేలోపు ప్రతి గ్రామానికి బిటి రోడ్డు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అది నెరవేర్చేదిశగా డాక్టర్ వాకిటి శ్రీహరి, చేపడుతున్న కృషి అభినందనీయమని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండలా ధ్యక్షుడు గణేష్ , టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, మార్కెట్ డైరెక్టర్లు ఫయాజ్, శాలం, సీనియర్ నాయకులు చంద్రకాంత్ గౌడ్, నేతలు నూరుద్దీన్ , శంషుద్దీన్, అస్మొద్దీన్, బోయ నరసింహ, బండారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న, బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**, 6/2/2025/ నారాయణపేట జిల్లా నర్వ మండలం** :నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండలం లోని రాయికోడు గ్రామంలో మరియు కల్వల గ్రామ ంలో పర్యటించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ భాస్కర్, నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధి నర్సం గౌడ్ గారు నర్వ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తీలేటి అజిత్ సింహారెడ్డి గారు, పర్యటించడం జరిగిందిలి . ఇట్టి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రాయకోడు గ్రామంలోని ప్రైమర్ స్కూల్ మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.అక్కడ చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా అందిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది. మధ్యాహ్న భోజనానికి కావాల్సిన నూతన పాత్రలను తన సొంత నిధులతో అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మరియు ఇం తకు మునుపు ఇచ్చినటువంటి హామీ గుర్తుంచుకొని మరి ప్రై మరీ స్కూల్ వాలంటీర్లకు 40 వేల రూపాయలు జీతం అందించడం జరిగింది. ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గారు స్కూలుకు సహాయం అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించడం జరిగింది. మరియు అంగన్వాడి కేంద్రాలకు ఇచ్చినటువంటి హామీని పిల్లలకు కావాల్సిన ప్లేట్లు గ్లాసులు అందించడం జరిగింది.రెండవ అంగన్వాడీ కేంద్రంలో నీటి సమస్య ఉందని తెలుసుకొని వారికి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి నూతన భవనానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. మరియు రాయికోడ్ గ్రామంలోని అంబేద్కర్ కూడలిలో కేంద్రం నిధులతో ఏర్పాటు చేసేటటువంటి ఐమాక్స్ లైట్ల స్థల పరిశీలన చేయడం జరిగిందిఅదేవిధంగా కల్వల గ్రామంలోని ప్రైమర్ స్కూల్ మధ్యాహ్న భోజన వసతులను ఆకస్మికంగా తనకి చేసి అక్కడే విద్యార్థులతో పాటు భోజనం చేయడం కూడా జరిగింది. మరియు అక్కడే ఉన్న అంగన్వాడి కేంద్రం 2 లో 32 ఇంచెస్ ఎల్ఈడి టీవీ ని స్వయానా తన సొంత నిధులతో బహుకరించడం జరిగింది. అలాగే నూతన అంగన్వాడి భవనం గురించి చర్చించడం జరిగింది. కచ్చితంగా అరుణమ్మ అక్క గారితో చర్చించి నూతన అంగన్వాడి భవనాన్ని మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కల్వాల్ బూత్ అధ్యక్షులు మరియు బిజెపి సీనియర్ నాయకులు రామాంజి,సాయిలు లిహనుమంతు, మరియు రాయికోడు మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, నరసింహులు, ఎండి షఫీ ఉద్దీన్, రాయికోడ్ బూత్ అధ్యక్షులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది ,

## గౌరవ ముఖ్యమంత్రి సొంత

### జిల్లాలో పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



**సొంత జిల్లాలో జరిగిన సంఘటనపై స్పందించని గౌరవ ముఖ్యమంత్రివర్యులు తెలంగాణ జాగృతి షాద్ నగర్ నియోజకవర్గం మాజీ కన్వీనర్ ఎండి ముస్తఫా మాట్లాడుతూ**

**షాద్ నగర్ ఫిబ్రవరి 06:**బావి భారత పౌరులకు బంగారు బాటలు వేయాల్సిన ప్రభుత్వాలు ప్రభుత్వాల ద్వంద్వ వైఖరి అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈరోజు ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మరియు హాస్టల్లో మంచి సదుపాయాలు ఉన్నాయని తల్లిదండ్రులు నమ్మి గురుకుల పాఠశాలలకు పంపించడం జరుగుతుంది కానీ చాలావరకు మనం ఈ మధ్యకాలంలో చూస్తూ ఉన్నాం గురుకుల పాఠశాలలోని సరైన సదుపాయాలు లేక వసతి గృహాల్లో సరియైన పర్యావక్షణ లేక నాణ్యతమైన భోజనం అందించలేక చాలామంది విద్యార్థులు ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చాలావరకు రాబోయే తరానికి బంగారు బాటలు వేసే ఎందరో బాల బాలికల మరణాలకు ఈ ప్రభుత్వం కారణం కావున వెంటనే ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాశాఖ వ్యవస్థలో సమూల మార్పులు చేసి అదే విధంగా క్యాబినెట్ విస్తరణలో విద్యాశాఖ మంత్రిని నియమించి తెలంగాణ ప్రజలకు విద్యార్థి విద్యార్థులకు మంచి భవిష్యత్తును ఇవ్వవలసిందిగా కోరుతూ అదేవిధంగా ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులకు ప్రభుత్వం తరపున 50 లక్షల రూపాయలు ప్రకటించి స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రకటించిన ఆర్థిక స్థాయాన్ని వారికి అందజేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని తెలియజేయడం జరుగుతుంది.

## నీరజ్ మరణం అత్యంత బాధాకరం

### బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్ ఫిబ్రవరి06:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ కుమారుడు నీరజ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలిసి తెలియని వయసులో క్షణికావేశంతో తీసుకున్న నిర్ణయం కుటుంబ సభ్యులకు తీరని శోకాన్ని మిగిల్చింది. నిన్న పాఠశాలలో జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు జరిపి పోలీసు వారు తగ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఉమ్మడిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిత్రుడు హరి భూషణ్ కి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

### దివ్యాంగుని కన్నీళ్ళు తూడ్చిన సహస్ర ఫౌండేషన్

### మంచానికే పరిమితమైన వికలాంగునికి వీల్ చైర్ వితరణ



**:-మహబూబాబాద్ :** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని బాబునా యక్ తండాకు చెందిన నరేష్ పుట్టుకతోనే దివ్యాంగుడు.పుట్టుకలోనే పోలియోరావడంతో కాళ్ళు, చేతులు లేకుండా కదలలేని స్థితిలో మంచానికే పరిమితమైనాడు. తల్లిదండ్రులు మరణించడంతో నరేష్ పెద్దమ్మ అన్నీ తానై ఆ.. దివ్యాంగున్ని పోషిస్తుంది. ఆదుకునే వారికోసం అనేకమందికి మొరపెట్టుకుంది. ప్రభుత్వం ఇచ్చే వికలాంగుల పెన్షన్ తప్ప మరో సహాయం మాత్రం అందలేదు.కనీసం బయటకు, లోపలకు తీసుకువెళ్ళడానికి వీల్ చైర్ అయినా ఇప్పించండంటూ ప్రభుత్వకార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం దక్కలేదు. కొందరు మిత్రుల ద్వారా బాబునాయక్ తండాకు చెందిన నరేష్ దీనపరిస్థితిని తెలుసుకున్న వరంగల్ లోని సహస్ర ఫౌండేషన్ బాధ్యులు స్పందించారు. విషయం తెలిసి 24గంటలు కూడా తిరగకుండానే వరంగల్ నుంచి వారు నేరుగా మహబూబాబాద్ లోని బాబునాయక్ తండాలో ఉన్న నరేష్ వద్దకు వీల్ చైర్ తో సహా చేరుకున్నారు. టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను నరేష్ కు అందజేసారు. ఎంతోమంది తెలిసిన నాయకులకు, పెద్దవాళ్ళకు, గవర్నమెంట్ సార్ లకు చెప్పాం అంతా చూద్దాం అన్నారే కానీ సహాయం చేసింది లేదంటూ నరేష్, ఆయన పెద్దమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. ఏ..తల్లి బిడ్డలో మా..బాధ, అవసరం తెలుసుకొని వంద కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి వీల్ చైర్ ఇచ్చారు. మీరు నిండునూరేళ్ళు చల్లంగ బ్రతకాలి బిడ్డ అంటూ సహస్ర ఫౌండేషన్ బాధ్యులను దీవించారు.ఈ.. సందర్భంగా మాట్లాడిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ గతంలోనూ సహస్ర ఫౌండేషన్ వరంగల్ జిల్లాలో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టిందని, పుట్టుదివ్యాంగునికి వీల్ చైర్ విరాళంగా ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆశీస్సులు అందజేసారు. లిమరింత మంది దాతలు స్పందించి నరేష్ కు సహాయం చేయాలని కోరారు. ఈ.. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, సహస్ర ఫౌండేషన్ బాధ్యులు అజ్మీర్, ప్రవీణ్, భరత్, రాజు, వినయ్, శివ, విష్ణు వర్ధన్, మణిదీప్, బాబునాయక్ తండావాసులు పాల్గొన్నారు.

## ఎస్సై ని సన్మానించిన మద్దూరు మండల ఆర్టిఐ కమిటీ



**/ మద్దూరు, (ఫిబ్రవరి 06) :** ఇటీవల మద్దూరు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ను మద్దూరు మండల ఆర్టిఐ కమిటీ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సన్మానించిన వారిలో అధ్యక్షులు పిల్లి వెంకటప్ప, ఉపాధ్యక్షులు ఎల్ మురళి, ప్రధాన కార్యదర్శి డబ్బరాము తదితరులు ఉన్నారు.

## డంప్‌యార్డుతో ప్రజల ఆరోగ్యానికి చేటు

**సంగారెడ్డి,ఫిబ్రవరి6:** రాష్ట్ర ప్రభుత్వం ప్యారానగర్‌లో 150 ఎకరాల్లో ఎర్పాటు చేయనున్న డంప్ యార్డుని వ్యతిరేకిస్తున్నామని, డంప్ యార్డ్‌తో అక్కడ అడవి మొత్తం కాలుష్యం అవుతుందని ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నల్లవల్లి, ప్యారానగర్ ప్రాంతంలో మంచి పంటలు పండే భూములు ఉన్నాయి. పోలీసుల పహారాలో డంప్ యార్డ్ నిర్మాణం చేస్తున్నారని మండిపడ్డారు. మరో లగచర్ల మాదిరిగా ఇక్కడ పోలీసుల ఒత్తిళ్లు ఉన్నాయి. పచ్చటి అటవీ ప్రాంతాన్ని నాశనం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందని మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ మాదిరిగా నల్లవల్లి ప్రాంత వాసులకు అనారోగ్య సమస్యలు వస్తాయి. కోర్టు నుంచి ఆదేశాలు ఉన్నా.. అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. రాత్రికి రాత్రి పనులు చేస్తున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నా లెక్కచేయటం లేదన్నారు. అటవీ ప్రాంతంలో రాత్రి సమయాల్లో వందల సంఖ్యలో చెత్త లారీలు వస్తాయి. దానివల్ల ప్రమాదాలు జరుగుతాయి. 150 ఎకరాల్లో డంప్‌కి బదులుగా ఏదైనా పరిశ్రమ పెడితే మేము అభినందిస్తా మన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## శాస్త్ర స్కూల్ ముందు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆందోళన పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకుల మధ్య వాగ్వాదం

**శాస్త్ర స్కూల్ గుర్తింపును రద్దు చేసే వరకు పోరాడుతాం**
**విద్యార్థి సంఘం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు**




**షాద్ నగర్ ఫిబ్రవరి06:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శాస్త్ర స్కూల్ పదవ తరగతి చదువుతున్న విద్యార్థి నీరజ్ ఆత్మహత్య సంఘటనను నిరసిస్తూ అఖిలభారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్), ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహన్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ లు డిమాండ్ చేశారు. వేలకు వేలు ఫీజులు తీసుకొని విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు విద్యార్థుల శవాలను ఇంటికి పంపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా తక్షణమే శాస్త్ర స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల గేట్లు మూసి ఉండగా గోడలపై నుండి దూకి లోపలికి ప్రవేశించారు. దీంతో సిఐ విజయ్ కుమార్ తదితర సిబ్బంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, సహాయ కార్యదర్శి ఆకాష్ సాయి, నరేష్, ఆమేర్ ఆకాష్ చౌహన్, ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ పట్టణ నాయకులు సుమేర్, శివ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బంజారా కల్చరల్ కార్యక్రమం నిర్వహించిన



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర స్థాయి బంజారా కల్చరల్ మీట్.5,6 తేదీలలో జరిగింది.. ఈ సందర్భంగా నిర్వహించిన కాంపిటేషన్స్ లో ఆర్ట్స్ విభాగంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ సీతా రాంపురం, ద్వితీయ కేజీబీవీ మరిపెడ, క్రాఫ్ట్ విభాగంలో ప్రథమ స్థానం కేజీబీవీ కొత్తగూడ, ద్వితీయ కేజీబీవీ తొర్రురు, బంజారా నృత్య పోటీలలో ప్రథమ సెయింట్ ఆగస్టీన్, ద్వితీయ జడ్పీహెచ్ఎస్
స్కూల్ సీతారాంపురం విద్యా ర్థు లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి రవీం దర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది.వక్తలు మాట్లాడుతూ కనుమరుగై పో తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను,ఆహార అలవాట్లను, కుట్లు, అల్లికలను, వేష ధార ణను, పాటలను తరువాత తరానికి అందించే బాధ్యత బంజారా సమాజం తీసుకోవాలని కోరారు.

## బస్సులు ప్రత్యేకంగా కన్నెపల్లి గ్రామం సారలమ్మ దేవాలయం నుండి మేడారంకు బస్సు సౌకర్యం కల్పించండి కన్నెపల్లి గ్రామస్తులు విన్నపం



**మండలం తాడ్వాయి జిల్లా ములుగు తేదీ, 06,02,2025 గురువారం:**
ప్రపంచంలో ఆసియా ఖండంలోని తెలంగాణ రాష్ట్రంలో మేడారం సమ్మక్క సారలమ్మ కన్నెపల్లి ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలోని ప్రత్యేకంగా సార్లమ్మ దేవాలయమును భక్తులు దర్శించుకోవడానికి కన్నెపల్లి గ్రామస్తులు బస్సులను నడిపించగలరని ఈ విషయాన్ని స్పందించి వెంటనే పై అధికారులు రాజకీయ నాయకులు చర్యలు తీసుకోగలరు అని కన్నెపల్లి గ్రామస్తులు కోరుతున్నారు గొంది లక్ష్మణమూర్తి నమస్తే భారత్ రిపోర్టర్

# తవక్కల్ పాఠశాలలో క్యాన్సర్ నివారణ అవగాహన సదస్సు




**మందమర్రి :**పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో క్యాన్సర్ నివారణ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సబ్ జడ్జి మారంరెడ్డి అర్పిత, మంచిర్యాల మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ నాగవేని, చీఫ్ డిఫెన్సి లీగల్ ఏఐటి కౌన్సిల్ అడ్వకేట్ ఎండి సందాని, ట్రస్మా అధ్యక్షులు, తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, భారత దేశంలో విజృంభిస్తున్న క్యాన్సర్ మహమ్మారి రాకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. డాక్టర్ నాగవేణి మాట్లాడుతూ, పిల్లలు, పెద్దలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు నివారణోపాయాలు తెలియజేశారు.మారంరెడ్డి అర్పిత జిల్లా సబ్ జడ్జి లీగల్ సర్వీస్ అథారిటీ మంచిర్యాల మాట్లాడుతూ, వ్యాధికి సంబంధించిన విషయాలు డాక్టర్ ను అడిగి తెలుసుకుంటూ తల్లితండ్రులకు పిల్లలకు చక్కటి అవగాహన కల్పించారు. అనంతరం వారి వృత్తి రీత్యానుసారంగా వివిధ సివిల్ కేసుల గురించి తెలియజేస్తూ పేదలు, వృద్ధులు, వికలాంగులు డబ్బులేని వాళ్ళు కేసులకు భయపడకుండా ఉండి ఏవిదంగా కోర్టులో వాదించాలో తెలియజేస్తూ, వాటిపట్ల అవగాహన కల్పించారు.చివరిగా అడ్వకేట్ ఎండి సందాని మాట్లాడుతూ పాఠశాల పిల్లల క్రమశిక్షణను మెచ్చుకుంటూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## సోన్ మండలం కడ్తాల్ గ్రామ సమీపంలోని జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు



**నిర్మల్ :**జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నిర్మల్ జిల్లా సోన్ మండలం కడ్తాల్ గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్ అభి లాష అభినవ్ గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మం దిరంలో సంబంధిత అధికారులు, కడ్తాల్ గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, కడ్తాల్ జాతీయ రహదారి 'వై' జంక్షన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో, వారి సమస్యను పరిష్కరించేందుకై సంబంధిత అధికారులందరితో ఇప్పటికే సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్డీఓ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ఇప్పటికే సమస్యాత్మక ప్రదేశానికి వెళ్లి వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిశిలించిందన్నారు. రహదారి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంతోపాటు, శాశ్వత పరిష్కారం పూర్తయ్యేలోపు తాత్కాలికంగా ప్రమాదాలను నివారించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రహదారి సమస్య పరిష్కారంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. సమస్య శాశ్వత పరిష్కారానికి పూర్తి వివరాలతో ప్రాజెక్టు రిపోర్టును సిద్ధం చేయాలన్నారు. కడ్తాల్ గ్రామం నుంచి నిర్మల్ వైపుకు వాహనాలు మళ్లే దారిలో తాత్కాలిక రహదారి విభాగినులను ఏర్పాటు చేసి, భారీ వాహనాలు మళ్ళుతాయో లేదో తెలుసుకునేందుకు పరిశీలనాత్మకంగా అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఆర్టీసీ బస్సులను తిప్పి చూడాలన్నారు. వీలైనంత త్వరగా గ్రామస్తుల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామస్తుల నుంచి సమస్య పరిష్కారానికి సూచనలను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి జానకి షర్మిళ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి లు, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, జాతీయ రహదారుల అధి కారి ప్రసన్న, ఆర్టీవో దుర్గప్రసాద్, సోన్ మండల తహసిల్దార్ మల్లేష్, ఎంపీడీవో సురేష్, కడ్తాల్ గ్రామస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ మృతి కి కారకులైన బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్) లైసెన్స్ రద్దు చేయాలి

**ఇంజక్షన్ వికటించి మృతి చెందిన బాలుడికి బాలాజీ నర్సింగ్ హోమ్ పూర్తి బాధ్యత వహించాలి**
**సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి**
**సిద్ధార్థ మరణం కి కారకులైన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**
**పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్**




**:-తొర్రూర్ :**సిద్ధార్థ మృతికి కారకులైన బాలాజీ నర్సింగ్ హోమ్, సరస్వతి హాస్పిటల్ లైసెన్లను రద్దు చేయాలని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తొరు రు పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ (సరస్వతి హాస్పిటల్) లో ఇంజక్షన్ వికటించి తొమ్మిదవ తరగతి చదువు తున్న బాలుడు సిద్ధూకు ఎక్కువ డోసు ఇవ్వడంతో బాలుడు సిద్దు మరణించాడు. సిద్ధార్థ మరణానికి కారపులైన బాలాజీ నర్సింగ్ హోమ్ సరస్వతి హాస్పిటల్ లైసెన్సు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలోని కంఠయపాలెం గ్రామానికి చెందిన దాసరోజు సిద్ధార్థ అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. జ్వరంతో బాధప డుతున్న సిద్ధార్థ ని చికిత్స నిమిత్తం తల్లి పట్టణంలోని బాలాజీ నర్సింగ్ హోమ్ కీ తీసుకొని రావడంతో డాక్టర్లు పరిశీలించి పరీక్షలు నిర్వహించి ఎక్కడోస్ ఇంజక్షన్ ఇచ్చారు. దాంతో క్షణాలలో మృతి చెందినట్లు తెలిపారని డాక్టర్ ఎక్కువ డోసు ఇంజక్షన్ ఇవ్వడంతో బాలుడు శ్వాస ఆడక మృతి చెందినట్లు తెలిపారు. పెద్దలకు వేసే ఇంజక్షన్ డోసు ఎక్కువ ఇవ్వడంతో బాలుడు సిద్ధార్థ మృతి చెందారు. సిద్ధార్థ కి ఇంజక్షన్ ఇచ్చి వారి మృతికి కారకులైన హాస్పటల్ యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారి లైసెన్ ను తక్షణమే రద్దు చేయాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా సిద్ధార్థ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో బాలాజీ నర్సింగ్ హోమ్ సరస్వతి హాస్పటల్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో సిద్ధు, వినేష్, ప్రకాష్, కృష్ణ, ప్రమోద్, వంశీ, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల రిజర్వేషన్లను పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచించాలి



**:-తొర్రూరు :**ఎస్సీ వర్గీకరణ కాకుండా రిజర్వేషన్లను పెంచే దిశగా ప్రభుత్వం ఆలోచించాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక మాల మహానాడు సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్ తో కలిసి యశోద భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కాకుండా దళితుల రిజర్వేషన్లు పెంచే దిశగా కృషి చేయాలని కోరారు. రెండు రోజుల క్రితం శాసనమండలి శాసనసభలో ఎస్సీ వారికి కరుణ బిల్లును ఆమోదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దళిత జాతిని విచ్ఛిన్నం చేసే కుట్రలో భాగంగా మనువాదుల మెప్పుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధంగా నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని హెచ్చరించారు.దళిత జాతి రిజర్వేషన్లను పెంచేందుకు జాతీయ మాల మహానాడు ముందుండి పోరాటం చేస్తుందని,దళిత జాతి బిడ్డల ందరు పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి దళితుల సంఖ్యను తక్కువ చూపించి రిజర్వేషన్ తగ్గించడానికి కుట్రలు పన్నుతు న్నారని,తక్షణమే వర్గీకరణ బిల్లును రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్,నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, చిట్టిమల్ల కిరణ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడారత్న అవార్డు గ్రహీత జమీల్ ఖాన్ కు ఘన సన్మానం



**మందమర్రి:-**పట్టణానికి చెందిన అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పఠాన్ జమీల్ ఖాన్ ఇటీవల భారత క్రీడారత్న అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ లో స్థానికులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, జమీల్ ఖాన్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జమీల్ ఖాన్ ను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడికందుల రమేష్, కనకయ్య గౌడ్, హృదయ రాజ్, అంకం రాజ్ కుమార్, శ్రీధర్, సాగర్, రవి, మహేష్, స్వామి, భూషణ్, పోశం చంద్రకాంత్ లు పాల్గొన్నారు.

## జాతీయ నులి పురుగుల దినోత్సవం అవగాహన కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్



**:-తొర్రూర్ :**జాతీయ నులిపురుగుల దినోత్సవం 2025 సంద ర్భంగా తొర్రూర్ మున్సిపల్ కార్యాల యంలో వైద్యాధికారి ప్రియాంక తో అవగా హన కార్యక్రమం నిర్వహించారు పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాము ఖ్యత గురించి వైద్య సిబ్బందికి ఆశ అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 10 న ఒకటి నుండి 19 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటించారు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు మరియు జూనియర్ కళాశాలలు మరియు డిగ్రీ అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ జరుగుతుందని మాత్రలు వేసే బాధ్యత వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు. అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలపై ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 10న నులి పురుగుల నిర్మూలన మాత్రను తీసుకొని పిల్లలకు ఫిబ్రవరి 17 2025 మాప్ అప్ రౌండ్ సమయంలో రెండవ అవకాశం ఇవ్వబడుతుందని అన్నారు.ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో కలిపి వేయాలని రెండు నుంచి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలకు ఒక పూర్తి మాత్రను చూర్ణం చేసి నీటితో కలిపి వేయాలని అన్నారు. మూడు నుంచి 19 సంవత్సరంల వయసుగల పిల్లలకు ఒక పూర్తి మాత్ర నమిలి మింగాలని అన్నారు. పిల్లల్లో నులి పురుగుల వల్ల రక్తహీనత పోషకాహార లోపం ఆకలి లేకపోవడం బలహీనత కడుపునొప్పి వికారం వాంతులు విరోచనాలు మరియు బరువు తగ్గడం జరుగుతాయని ఆల్బెండజోల్ తీసుకోవడం వల్ల ఈ పరిస్థితులను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు. ఏఎన్ఎంలు. అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మందమర్రి:-**ప్రజలందరూ తమ ఇంటితోపాటు చుట్టుపక్కల పరిసరాలను సైతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పట్టణం మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. గురువారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో గల టీజీఆర్టీసీ ప్రయాణ ప్రాంగణ పరిసరాలను మున్సిపల్ సిబ్బంది బ్లేడ్ ట్రాక్టర్ తో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ శ్యాంసుందర్, కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## దామెర్ల రామారావు సృజించిన తెలుగుశోభ



**రాజమహేంద్రవరం:** పేరు తలచుకుంటే తెలుగు వారి మనస్సు ఆనందంతో పులకించిపోతుంది. వేదంలా ప్రవహించే గోదావరి, రాజరాజ నరేంద్ర దుడు, నన్నయ్య, కందుకూరి, చిలకమర్తి, శ్రీపా ద, మధునాపంతుల.దామెర్ల రామారావు సృజిం చిన తెలుగుశోభరాజమహేంద్రవరం పేరు తలచుకుంటే తెలుగు వారి మనస్సు ఆనందంతో పులకించిపోతుంది. వేదంలా ప్రవహించే గోదావరి, రాజరాజనరేంద్రుడు, నన్నయ్య, కందుకూరి, చిలకమర్తి, శ్రీపాద, మధునాపంతుల మొదలైన మహోదయుల మహోజ్వల వారసత్వం, సాంస్కృతిక వైభవం, చారిత్రక నేపథ్యంలో అంతర్జాతీయ యశస్సు నార్జించిన దామెర్ల రామారావు చిత్రకళా వైభవం మన మనస్సుల్లో తటిల్లమంటుంది.
ఆధునిక సంప్రదాయ చిత్రకళా రీతుల్ని సమన్వయించి, పాశ్చాత్య కళారీతుల్ని శోధించి ఆంధ్ర చిత్రకళకు ప్రాణం పోసిన మహాకళాకారుడు దామెర్ల రామారావు.

# సుపారీ గ్యాంగ్‌తో మమత హత్య - కేసును ఛేదించిన పోలీసులు

**కరీంనగర్,ఫిబ్రవరి):** కరీంనగర్ జిల్లాలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు ఛేదించారు. బెల్లంపల్లికి చెందిన మమతను జనవరి 27న హత్య చేసి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండన్నపల్లి శివారులో పడేసిన విషయం తెలిసిందే. వివాహేతర సంబంధమే మమత హత్యకు కారణమని పోలీసులు నిర్ధరించారు. ఈ కేసుకు సంబంధించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం కాసిపేటకు చెందిన మమత.. జనవరి 27న తన కుమారుడితో కలిసి బెల్లంపల్లి నుంచి కారులో బయలుదేరింది. ఆ తర్వాత కరీంగనర్ జిల్లా కొండనపల్లి శివారులో శవమై కనిపించింది. తల్లితో పాటు ఉన్న నాలుగేళ్ల బాలుడు ధ్రువ కనిపించకుండా పోయాడు. స్థానికంగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో నిందితులు పరారైన కారు నంబర్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరికి చెన్నైలోని ఒక లాడ్జిలో బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి వెళ్లి సంరక్షణలోకి తీసుకున్నారు. బాలుడిని అతని నానమ్మకు అప్పగించారు.నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాల ప్రకారం వివాహేతర సంబంధమే హత్యకు కారణమని నిర్ధరించారు.

# భారత బౌలర్ల మాయాజాలం.. 248 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

ఈరోజు నాగ్‌పూర్ విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ 47.4 ఓవర్లలో ఇంగ్లాండ్ జట్టును 248 పరుగులకే ఆలౌట్ చేసింది. ఈ క్రమంలో అరంగేట్ర ఆటగాడు హర్షిత్ రాణా, ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా చెరో మూడు వికెట్లు పడగొట్టి వావ్ అనిపించారు. తన తొలి మ్యాచ్‌లో ఒక ఓవర్‌లో 26 పరుగులు ఇచ్చిన తర్వాత, రాణా బలమైన పునరాగమనం చేసి 53 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. మరోవైపు జడేజా 26 పరుగులకు 3 వికెట్లు తీశాడు.జోస్ బట్లర్ (52), జాకబ్ బెథెల్ (51) అర్ధ సెంచరీలతో పోరాడినప్పటికీ, భారత్ మరోసారి తమ బౌలింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఇంగ్లాండ్ స్కోరును కట్టడి చేసింది. కెప్టెన్ బట్లర్ ముందుగా బ్యాటింగ్‌కు దిగిన తర్వాత ఇంగ్లాండ్‌కు మంచి ఆరంభం లభించింది. కానీ వారు మిడిల్ ఓవర్లలో వెనుదిరిగి చిన్న స్కోరుకే ఆలౌట్ అయ్యారు. రెండో ఇన్నింగ్స్‌లో మంచు కురిసే అవకాశం ఉంది. మంచి పేస్, బౌన్స్ ఉన్న పిచ్‌పై బౌలింగ్ చేయడం కొంచెం కష్టంగా ఉంటుంది. కాబట్టి భారత ఆటగాళ్లు తమ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నారు.

ఆరంభంలోనే తడబడిన భారత్..ఈ క్రమంలోనే భారత్ ఇన్నింగ్స్ ప్రారంభమైంది. యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ మొదట క్రీజులోకి వచ్చారు. 22 బంతుల్లో 15 పరుగులు చేసిన తర్వాత యశస్వి జైస్వాల్ ఔట్ అయ్యాడు. ఆ తర్వాత శుభ్‌మాన్ గిల్ మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇదే సమయంలో రోహిత్ శర్మ కూడా 7 బంతుల్లో రెండు రన్స్ మాత్రమే చేసి వెనుదిరిగాడు. దీంతో నాలుగో ఆటగాడిగా శ్రేయర్ క్రీజులోకి వచ్చాడు. ప్రస్తుతం శుభ్‌మాన్ గిల్, శ్రేయస్ ఉండగా భారత్ స్కోర్ 7 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 43 పరుగులు చేశారు.విరాట్ మాత్రం..గత 40 ఏళ్లలో ఇంగ్లండ్ భారత్‌లో ఒక్క వన్డే సిరీస్‌ను కూడా గెలవలేదు. 2023 వన్డే ప్రపంచ కప్ తర్వాత భారత్ ఆడుతున్న తొలి స్వదేశీ వన్డే సిరీస్ ఇది. ప్రపంచ కప్, ఇంగ్లండ్ సిరీస్



మధ్య, భారత్ శ్రీలంకతో వన్డే సిరీస్ ఆడింది. గత ఏడాది ఆగస్టులో శ్రీలంక చేతిలో భారత్ 0-2 తేడాతో ఓటమి పాలైంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చివరిసారిగా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సమయంలో ఆస్ట్రేలియాలో భారత్ తరపున ఆడారు. ఇప్పుడు మళ్లీ తిరిగి వచ్చారు. కానీ కుడి మోకాలి సమస్య కారణంగా విరాట్ కోహ్లీ అందుబాటులో లేరు.

# మీ భార్య అకౌంట్‌కు ప్రతి నెలా డబ్బులు పంపుతున్నారా? ఈ రూల్ తెలుసుకోకపోతే ట్యాక్స్ తప్పదు



ఇంటి ఖర్చుల నిమిత్తం లేదా మీ భార్య వ్యక్తిగత అవసరాల కోసం ప్రతి నెల మీ అకౌంట్ నుంచి

మీ భార్య ఖాతాకు డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారా? ఆమె ఆ డబ్బులను ఎందుకోసం వాడుతుందో గమనిస్తున్నారా? జాగ్రత్తపడకపోతే మీకు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం నుంచి పన్ను నోటిసు వచ్చే అవకాశం ఉంది ప్రతి నెలా మీరు పంపిస్తున్న డబ్బును మీ భార్య వేరే ఎక్కడైనా పెట్టుబడిగా పెడితే, దాని ద్వారా వచ్చే ఆదాయంపై కూడా మీరు పన్ను కట్టాల్సి ఉంటుంది. దీనినే క్లబ్బింగ్ రూల్స్ అంటారు. ఈ క్లబ్బింగ్ రూల్స్ గురించి పూర్తి వివరాలు మీకోసం.. మీరు మీ సంపాదనలో ప్రతి నెలా యూపీఐ ద్వారా మీ భార్యకు డబ్బు పంపిస్తుంటే.. ఆమె ఆ డబ్బులను ఎస్ఐపీ (%ూ఼ూ%) లేదా మ్యూచువల్ ఫండ్లు, షేర్లు, లేదా ఇతర మార్గాల్లో పెట్టుబడి పెట్టి లాభాలు సంపాదిస్తే, ఆ పెట్టుబడుల ద్వారా వచ్చే డివిడెండ్లు, వడ్డీ, లాభాలను కూడా మీ ఆదాయంగా పరిగణనలోకి తీసుకుంటారు. ఆ ఆదాయంపై కూడా పన్ను వేస్తారు. అలా కాకుండా లాభాల మీద వచ్చిన ఆదాయాన్ని కూడా ఆమె మళ్లీ పెట్టుబడిగా మారిస్తే

ఆ రెండో దశ ఆదాయాన్ని ఆమెకు చెందిన దానిగా పరిగణిస్తారు. అప్పుడు ఆమె పన్ను కట్టాల్సి ఉంటుంది.కాబట్టి, ప్రతి నెలా మీరు ట్రాన్స్‌ఫర్ చేస్తున్న డబ్బును మీ భార్య ఎలా వినియోగిస్తోందో తెలుసుకోవడం తప్పనిసరి. ఆమె చేసే పెట్టుబడుల గురించి కూడా మీకు తప్పనిసరిగా అవగాహన ఉండాలి. మీ భార్యకు రూ.20 వేలకు మించి యూపీఐ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయకపోవడం మంచిది. అలాగే ఒకవేళ రూ.20 వేలకు మించి ట్రాన్స్‌ఫర్ చేయదలచుకుంటే ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ లేదా చెక్కుల వంటి ఇతర మార్గాల ద్వారా చేయడం మంచిది.

# కొలువుల నెలవులు జీసీసీలు

ముంబై: మన దేశంలో ఏర్పాటవుతున్న గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలు (జీసీసీ)పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. 2030 నాటికి ఈ కేంద్రాల ద్వారా 33 లక్షల ఉద్యోగాలు ఏర్పడనున్నాయి. వచ్చే ఆరేళ్లలో కొత్త నియామకాలు 10 లక్షల వరకు ఉంటాయని అంచనా. ఇందులో 4.25 లక్షల నుంచి 4.5 లక్షల కొత్త నియామకాలు ఈ సంవత్సరం ఉంటాయని టెక్నాలజీ అండ్ డిజిటల్ టాలెంట్ సొల్యూషన్స్ సంస్థ ఎన్ఎల్‌బీ సర్వీసెస్ విడుదల చేసిన 'ఇండియా జీసీసీ గ్రోత్ ఔట్‌లుక్, 2024' నివేదిక తెలిపింది. దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో 10 విభిన్న రంగాలకు చెందిన 207 జీసీసీల ప్రధాన అధికారులతో మాట్లాడి ఎన్ఎల్‌బీ సర్వీసెస్ ఈ నివేదిక రూపొందించింది. బెంగళూరు, ముంబై, పుణె, చెన్నై నగరాల్లోని జీసీసీలు పెద్ద ఎత్తున ఫ్రెషర్స్‌కు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయని తెలిపింది.

2030 నాటికి 2,100 జీసీసీలు: ప్రస్తుతం మన దేశంలో దాదాపు 1,800 జీసీసీలున్నాయి. మరో ఐదేళ్లలో వీటి సంఖ్య 2,100కు, మార్కెట్ పరిమాణం 10,000 కోట్ల డాలర్లకు (సుమారు రూ.8.74 లక్షల కోట్లు) పెరిగే అవకాశం ఉందని ఆ నివేదిక తెలిపింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు, పెద్ద ఎత్తున నిపుణుల లభ్యతతో దాదాపు ప్రతి అంతర్జాతీయ కంపెనీ మన దేశంలో జీసీసీ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపిస్తోంది. దీంతో జీసీసీలకు సంబంధించిన టెక్నాలజీ, ఫైనాన్స్, తయారీ వంటి కీలక రంగాల్లో పని చేసేందుకు పెద్ద ఎత్తున నిపుణుల అవసరం ఏర్పడింది. గత ఏడాదితో పోలిస్తే ఈ కేంద్రాల్లో ఈ సంవత్సరం ఆర్థిక సేవల నిపుణుల నియామకాలు 79శాతం మార్కెటింగ్, డిజిటల్ అడ్వర్‌టైజింగ్ నిపుణుల నియామకాలు 73శాతం



ఇంజినీరింగ్, తయారీ నిపుణుల నియామకాలు 69శాతం, హెచ్ఆర్-టాలెంట్ మేనేజ్‌మెంట్ నిపుణుల నియామకాలు 68శాతం పెరుగుతాయని ఎన్ఎల్‌బీ సర్వీసెస్ సీఈఓ సచిన్ అలుగ్ చెప్పారు.

# భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్లు..

## సెన్సెక్స్ 700 పాయింట్లు పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. ఉదయం సెషన్లలోనే సెన్సెక్స్ 700 పాయింట్లు కోల్పోయి 76,791 కి పడిపోయింది. నిఫ్టీ 236పాయింట్లు తగ్గి 23,246కి క్షీణించింది. సూచీల క్షీణతతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ రూ.424 లక్షల కోట్ల నుంచి రూ.419 లక్షల కోట్లకు క్షీణించింది. ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. ఈరోజు మార్కెట్ల నష్టాలకు ముఖ్యంగా 5 కారాణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యవహార శైలి అంతర్జాతీయ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. కెనడా, మెక్సికో, చైనా పై టారిఫ్లు పెంచుతామని ఆయన చేసిన ప్రకటనతో ఆసియా మార్కెట్లు సోమవారం నెగిటివ్ గా ట్రేడ్ అవుతున్నాయి. జపాన్ నిక్కీ సూచీ, కోరియా కోస్పిసూచీలు 3 శాతం తగ్గాయి. చరిత్రలోనే తొలిసారి డాలర్ తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ. 87 కు క్షీణించింది. ట్రంప్ టారిఫ్లు విధిస్తానని చేస్తున్న ప్రకటనలో డాలర్ విలువ అంతకంతకూ బలపడుతోంది.ఈ క్రమంలోనే ఫారెన్ ఇన్వెస్టర్లు అమ్మకాలు జరుపుతుండటంతో రూపాయి



రోజురోజుకు పతనమవుతోంది. బడ్జెట్ పై ఇప్పటికే స్పష్టత వచ్చింది. పన్ను భారం తగ్గించడం రిలీఫ్ ఇచ్చింది. అయితే ఇప్పుడు ఆర్బీఐ ఎంపీసీ మీటింగ్ పై ఇన్వెస్టర్ల దృష్టంతా ఉంది. వడ్డీ రేట్లు 25 బేసిస్ పాయింట్లు తగ్గుతాయనే అంచనాలున్నాయి. ఫిబ్రవరి 7న దీనిపై ప్రకటన ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కాస్త జాగ్రత్తపడుతున్నారు. వడ్డీ రేట్లపై అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే నిర్ణయం తీసుకోనున్నారు.ఫారెన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు భారత ఈక్విటీల నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకుంటూనే ఉన్నారు. జనవరిలో దాదాపు రూ. 70 తీసుకున్నారు.

# ఇంగ్లండ్‌ను వణికించిన భారత్.. ఫీల్డింగ్‌తోనే పోయించారు



ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ తన ఫీల్డింగ్ పవర్ ఏంటో చూపించింది. కుర్రాళ్లుయశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా నుంచి సీనియర్లు కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ వరకు అంతా ఫీల్డింగ్‌లో దుమ్మురేపారు. ఒకదశలో 8.5 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 75 పరుగులతో బలంగా కనిపించింది ఇంగ్లండ్. ఆ తర్వాత 2 పరుగుల వ్యవధిలోనే ఏకంగా 3 వికెట్లు కోల్పోయింది బట్లర్ సేన. దీనికి బౌలర్ల కంటే ఫీల్డర్లకే ఎక్కువ క్రెడిట్ దక్కుతుంది. ముఖ్యంగా జైస్వాల్, అయ్యర్ పెట్టిన ఎఫర్ట్‌ను తప్పకుండా మెచ్చుకోవాల్సిందే.కపిల్‌దేవ్‌ను గుర్తుచేశాడు!హర్షిత్ రాణా వేసిన ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ బెన్ డకెట్ లెగ్ సైడ్ షాట్ కొట్టాడు. అయితే బంతి సరిగ్గా కనెక్ట్ అవకపోవడంతో గాల్లోకి లేచింది బంతి. అయితే బౌండరీకి ఇవతల ఉన్న బంతిని సర్కిల్‌లో నుంచి పరిగెత్తుకుంటూ వెళ్లి డైవ్ చేసి అందుకున్నాడు జైస్వాల్. లెజెండ్ కపిల్ దేవ్ మాదిరిగా బ్యాక్ రన్నింగ్ చేసి అసాధ్యమైన క్యాచ్ పట్టాడు. వెనక్కి పరిగెడుతున్నా బంతి మీద దృష్టి మరల్చలేదు. ఆఖరి వరకు దానిపై ఫోకస్ పెట్టాడు. ఆ తర్వాత అమాంతం పక్షిలా డైవ్ చేసి బంతిని అందుకున్నాడు. కింద పడినా బాల్‌ను మాత్రం వదల్లేదు. మరోవైపు 26 బంతుల్లో 43 పరుగులతో ఊపు మీదున్న సాల్ట్‌ను రనౌట్ చేశాడు అయ్యర్. మూడో రన్ కోసం ప్రయత్నిస్తుండగా బౌండరీ నుంచి బాల్‌ను పట్టుకొని నేరుగా కీపర్‌కు విసిరాడు అయ్యర్. బంతిని అందుకున్న వెంటనే వికెట్లు గిరాటేశాడు రాహుల్. అలా వెంటవెంటనే టాపార్డర్‌ను ఔట్ చేసి ఇంగ్లండ్‌ను ప్రెజర్‌లోకి నెట్టారు భారత ఫీల్డర్లు.

# చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆసీస్‌కు మరో షాక్.. స్టార్ క్రికెటర్ రిటైర్మెంట్




చాంపియన్స్ ట్రోఫీ కప్పు మీద కన్నేసిన ఆస్ట్రేలియా జట్టుకు టోర్నమెంట్ ఆరంభానికి ముందు వరుస షాకులు తగులుతున్నాయి. గాయంతో ఇబ్బంది పడుతున్న ఆ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఇంకా కోలుకోలేదు. బౌలింగ్ ప్రాక్టీస్ స్టార్ట్ చేయకపోవడంతో అతడు ఇక మెగా టోర్నీకి దూరమైనట్లేనని.. ఆడటం కష్టమేనని రీసెంట్‌గా కంగారూ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. ఇంజ్యూరీతో బాధపడుతున్న పేసర్ జోష్ హేజల్‌వుడ్, ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ కూడా టోర్నీలో ఆడరని దాదాపుగా తేలిపోయింది. ఈ సమయంలో ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ ఒకరు రిటైర్మెంట్ నిర్ణయంతో అందర్నీ షాక్‌కు గురిచేశాడు. ఎవరా ఆటగాడు? అనేది ఇప్పుడు చూద్దాం..వన్డే క్రికెట్ నుంచి తప్పుకున్నాడు ఆసీస్ స్టార్ మార్కస్ స్టొయినిస్. వన్డేల నుంచి తప్పుకున్నా.. పొట్టి ఫార్మాట్ మ్యాచులకు మాత్రం అతడు అందుబాటులో ఉంటాడని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ఇక మీదట కేవలం టీ20ల మీదే ఫోకస్ చేయాలనే ఆలోచనతో అతడు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా,


జనవరి 13వ తేదీన క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించిన జట్టులో స్టొయినిస్‌కు చోటు దక్కింది. అయితే నెల తిరగకముందే అతడు రిటైర్ అవుతున్నట్లు ఎందుకు ప్రకటించాడో ఎవరికీ అంతుపట్టడం లేదు. కమిన్స్, హేజల్‌వుడ్, మార్ష్ గాయాల వల్ల దూరమైతే.. ఇప్పుడు స్టొయినిస్ రిటైర్మెంట్‌తో కంగారూల చాంపియన్స్ ట్రోఫీ ఆశలు మరింత సన్నగిల్లాయి. ఆ జట్టు లీగ్ దశ దాటడం కూడా కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఒకే మ్యాచ్‌తో ఇద్దరు కుర్రాళ్ల డెబ్యూ.. రోహిత్ ప్లాన్ అదిరింది



భారత కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టుల్లో సార థ్యం విషయంలో కాస్త ఇబ్బంది పడినా.. లిమిటెడ్ ఓవర్స్ క్రికెట్‌లో మాత్రం అదుర్స్ అనే చెప్పాలి. మ్యాచ్ కండీషన్స్, సిచ్యువేషన్స్‌ను బట్టి ఎప్పటికప్పుడు వ్యూహాలు మారుస్తూ అపోజిషన్ టీమ్స్‌ను పోయిస్తుంటాడు. ప్రత్యర్థులకు ఊహించని విధంగా నాకౌట్ పంచ్‌లు ఇస్తుంటాడు. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ తొలి మ్యాచ్‌లో అతడు అలాంటి నిర్ణయమే తీసుకున్నాడు. మొదటి వన్డేలోనే ఇద్దరు కొత్త కుర్రాళ్లకు డెబ్యూ చాన్స్ ఇచ్చాడు. ఆ యంగ్‌స్టర్స్ కూడా అదిరిపోయే పెర్ఫార్మెన్స్‌తో హిట్‌మ్యాన్ తమ మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారు. మరి.. ఆ డెబ్యూ ప్లేయర్స్ ఎవరో ఇప్పుడు చూద్దాం.. ప్లాన్ సక్సెస్!నాగ్‌పూర్ వన్డేలో యువ పేసర్ హర్షిత్ రాణా, యంగ్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ డెబ్యూ ఇచ్చారు. ఫామ్‌లో ఉన్న అర్ష్‌దీప్ సింగ్‌కు బదులు హర్షిత్‌ను టీమ్‌లోకి తీసుకున్నాడు రోహిత్. పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా గాయంతో చాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యే అవకాశాలు బలంగా ఉన్నాయనే వార్తల నేపథ్యంలో హర్షిత్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవడం ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ సిరీస్‌లో బాగా ఆడితే బుమ్రా స్థానంలో చాంపియన్స్ ట్రోఫీకి అతడ్ని రీప్లేస్ చేయాలనే ఆలోచనతోనే రోహిత్ ఈ ప్లాన్ వేశాడని తెలుస్తోంది. మరోవైపు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలి నొప్పితో ఇబ్బంది పడుతుండటంతో అతడి స్థానంలో జైస్వాల్‌ను ఆడిస్తున్నాడు రోహిత్.కుమ్మేశారుజిఅటు హర్షిత్, ఇటు జైస్వాల్.. ఇద్దరూ చాంపియన్స్ ట్రోఫీకి పక్కా వెళ్లే ఆటగాళ్లు కావడంతో సిరీస్‌లో ఎప్పుడో ఒకప్పుడు వారికి అవకాశం ఇవ్వాలి. కానీ రోహిత్ తొలి మ్యాచ్‌లోనే ఆడించి ఇంగ్లండ్‌కు షాక్ ఇచ్చాడు. హర్షిత్ గురించి పెద్దగా ఐడియా లేకపోవడంతో అతడి బౌలింగ్‌లో ఇద్దరు ఇంగ్లండ్ బ్యాటర్లు ఔట్ అయ్యారు. అటు జైస్వాల్ ఫీల్డింగ్‌లో స్టన్నింగ్ క్యాచ్‌తో అదరగొట్టాడు. వీళ్లు మ్యాచ్ ఆసాంతం ఇదే రకంగా ఆడితే రోహిత్ ప్లాన్ సూపర్బ్‌గా వర్కౌట్ అయినట్లే. అదే సమయంలో చాంపియన్స్ ట్రోఫీ ప్లానింగ్ కూడా విజయవంతం అయినట్లేనని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.

# ఇంగ్లండ్‌తో తొలి వన్డే.. కోహ్లీని కావాలనే ఆడించలేదా..



భారత్-ఇంగ్లండ్ మధ్య తొలి వన్డే మొదలైంది. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లీష్ టీమ్ తొలుత బ్యాటింగ్‌కు దిగింది. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బరిలోకి దిగలేదు. భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో అతడి పేరు కనిపించలేదు. దీంతో ఫిట్‌గా ఉన్నా అతడ్ని ఎందుకు ఆడించలేదనే డిస్కషన్స్ మొదలయ్యాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అజిత్ 'పట్టుదల' ఎలా ఉందంటే..




ఆయన కథల ఎంపిక డిఫరెంట్‌గా ఉంటుంది. యాక్షన్ జానర్ చిత్రాలు చేయడంలో డిఫరెంట్ స్కూల్ ఆయనది. కారు రేసింగ్ సన్నివేశాలు వంటివి డూప్ లేకుండా తన సొంతగా చేసేస్తారు అజిత్. హాలీవుడ్ తరహాలో స్టైలిష్ యాక్షన్ సినిమాలు ఇప్పటికే ఆయన చాలా చేసి విజయాలు అందుకున్నారు. యాక్షన్ సినిమాల్లో అజిత్ సినిమాలు వేరు అనేలా గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన హీరోగా నటించిన యాక్షన్ సినిమా 'విడా ముయర్చి'. తెలుగులో 'పట్టుదల' పేరుతో విడుదల చేశారు. త్రిష హీరోయిన్. యాక్షన్ కింగ్ అర్జున్, రెజీనా ప్రధాన పాత్రలు పోషించారు. మగిళ్ తిరుమేని దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్ నిర్మించింది. సంక్రాంతికి రావాల్సిన ఈ సినిమా వాయిదా పడి ఈ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మాస్, యాక్షన్ జానర్‌కు కేరాఫ్ అయిన అజిత్ ‚పట్టుదల'తో విజయం అందుకున్నారా? లేదా చూద్దాం.అర్జున్ (అజిత్ కుమార్), కాయల్ (త్రిష) ప్రేమ వివాహం చేసుకుని విదేశాల్లో స్థిరపడతారు. 12 ఏళ్ల జర్నీ తర్వాత వ్యక్తిగత కారణాలతో భర్తతో విడిపోవాలనుకుంటుంది కాయల్. అంతే కాదు మరో వ్యక్తితో ప్రేమలో పడుతుంది. విడాకులకు అర్జున్ అంగీకరిస్తాడు. అప్పటి వరకూ తన పుట్టింట్లోనే ఉండాలనుకుంటుంది కాయల్. తానే స్వయంగా పుట్టింట్లో డ్రాప్ చేస్తాను అని, ఇదే మనం కలిసి చేసే మెమరబుల్ జర్నీ అని చెప్పి అర్జున్ కాయల్‌ను కారులో తీసుకెళ్లాడు. మార్గ మధ్యలో దీపిక(రెజీనా), రక్షిత్ (అర్జున్) పరిచయమవుతారు. కారు చెడిపోవడంతో హైవేలో దీపిక కాయల్‌కు లిఫ్ట్ ఇస్తుంది. వాళ్లతో వెళ్లిన తర్వాత కాయల్ మిస్ అవుతుంది. అక్కడి నుంచి ఏం జరిగింది. దీని వెనుక ఉన్నది ఎవరు? కిడ్నాప్ అయిన తన భార్య కాయల్‌ను అర్జున్ ఎలా దక్కించుకున్నాడు అన్నది కథ.ఈ సినిమా ట్రైలర్ చూడగానే 1997లో వచ్చిన అమెరికన్ క్రైమ్ థ్రిల్లర్ 'బ్రేక్ డౌన్' సినిమాను అడాప్ట్ చేసుకుని తెరకెక్కించినట్లుగా అర్థమైంది. రీమేక్ అని చెప్పకపోయినా చిన్న చిన్న క్యారెక్టర్ల మార్పులతో సినిమా తీశారు. డబ్బు కోసం కిడ్నాప్ చేయడం, వారిని చిత్రవధ చేయడం, విదేశాలకు తరలించడం, అవయవాలను అమ్ముకోవడం తదుపరి హీరో సంబంధీకులను వెతుక్కుంటూ వెళ్లడం విలన్లకు బుద్ధి చెప్పి తన వాళ్లను రక్షించి వెనక్కి తీసుకురావడం వంటి రివేంజ్ డ్రామాలు దక్షిణాది సినిమాకు కొత్తేమీ కాదు. కాదు. కానీ అజిత్ ఓ సినిమా చేశారు అంటే అందులో ఏదో ఒక ఆసక్తికర నమ్మకం.

## ఆర్జీవిని విచారించనున్న ఒంగోలు పోలీసులు.. ఈసారి వస్తానన్న వర్మ.. ఏం విచారిస్తారో అన్న ఉత్కంఠ.



సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మను ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో రేపు పోలీసులు విచారించనున్నారు... 2024 నవంబర్ 10వ తేదిన మద్దిపాడు పియస్‌లో టిడీపీ నేత ఫిర్యాదుతో వర్మపై నమోదైన కేసు... గతంలో విచారణకు రాకుండా కోర్టు ద్వారా అరెస్ట్ నుంచి తప్పించుకున్న వర్మ... తాజాగా ఈనెల 7న విచారణకు రావాలని వాట్సప్ ద్వారా నోటీసులిచ్చిన పోలీసులు... రేపు 11 గంటలకు వస్తానని సమాచారం ఇచ్చిన వర్మ.ప్రకాశంజిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మపై 2024 నవవంబర్ 10వ తేదిన నమోదైన కేసులో పోలీసులు విచారణ వేగవంతం చేశారు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసే దర్యాప్తు ప్రారంభించారు విచారణకు గత ఏడాది నవంబర్ 19న ఒంగోలు పియస్‌లో హాజరుకావాలంటూ ప్రకాశంజిల్లా పోలీసులు రాంగోపాల్‌వర్మకు నోటీసులు ఇచ్చేందుకు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్ళారువ్యూహం సినిమా ప్రమోషన్లలో భాగంగా ఎక్స్‌లో టిడీపీ అధినేత చంద్రంబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నారా లోకేష్, నారా బ్రాహ్మణిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మద్దిపాడు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం. రామలింగం మద్దిపాడు పోలీసులకు 2024 నవంబర్ 10న ఫిర్యాదు చేశారు దీంతో ఐటి యాక్ట్ కింద రాంగోపాల్‌వర్మపై అదేరోజు నవంబర్ 10న ప్రకాశంజిల్లా మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారువివాదాస్పద దర్శకుడు రామ్?గోపాల్ వర్మ రాజకీయాల నేపథ్యంలో రూపొందించిన వ్యూహం సినిమా రిలీజ్?కు ముందే వివాదాలకు తెరతీసింది.

# ఇక ప్రతి ఏటా సినీ అవార్డులు మురళీమోహన్

**హైదరాబాద్ :** ఇక ప్రతి ఏడాది సినీ అవార్డులు ఇవ్వాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయించింది.. వచ్చే ఏడాది నుంచి ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు. ఈ వివరాలను సీనియర్ సినీ నటుడు మురళీ మోహన్ వెల్లడించారు. నేడు తెలుగు సినిమా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని ఫిల్మ్ చాంబర్ జరిగిన కార్యక్రమంలో సీనియర్ నటులు మురళీమోహన్, రచయిత పరిచూరి గోపాలకృష్ణ, ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, సెక్రటరీ ప్రసన్న కుమార్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్, రచయిత జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా దినోత్సవంగా ప్రకటించింది ఛాంబర్.ఈ సందర్భంగా మురళీ మోహన్ మాట్లాడుతూ రాజకీయ నాయకులకంటే సినిమా వాళ్లకే ప్రజల్లో ఆదరణ ఎక్కువ అన్నారు. రాజకీయ నాయకుడు పదవికాలం పూర్తయ్యాక ప్రజల్లో ఆదరణ ఉండదన్నారు. క్రీడాకారులకు కూడా ఆదరణ అంతంత మాత్రమేనన్నారు. కానీ సినీ నటులు మాత్రం ఎప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారన్నారు. ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. మద్రాసులో ఉన్నప్పుడు తాము సినిమా కులమని గర్వంగా చెప్పుకునేవాళ్లమన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6




తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకల్లోనే అవార్డులు ఇవ్వాలని నిర్ణయం చేసారన్నారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులతో పాటు ఫిల్మ్ ఛాంబర్ నుంచి అవార్డులు ఉంటాయని తెలిపారు. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని కూడా ఛాంబర్ పిలుపు ఇచ్చిందన్నారు. తెలుగు సినిమా పుట్టినరోజు జెండా రూపకల్పన బాధ్యతను పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించామని మురళీ మోహన్ తెలిపారు.

## సీన్ సీన్‌కు సుస్సు పడిపోవాల్సిందే.. ఒంటరిగా చూడకపోవడం బెటర్..



హారర్ మూవీ లవర్స్ కోసం ఇప్పుడు ఓటీటీ మేకర్స్ ఎక్కువగా హారర్ థ్రిల్లర్ మూవీస్ తీసుకువస్తున్నారు. నిజానికి ఈ జానర్ కు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. సస్పెన్స్ థ్రిల్లింగ్, మిస్టరీ చిత్రాలు చూసేందుకు జనాలు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంటారు. ఇటీవల కాలంలో మిస్టరీస్, ఊహించని ట్విస్టులతో సాగే సస్పెన్స్ మూవీస్ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. నెల తిరక్కుండానే ఇటు ఓటీటీలోకి వచ్చేస్తున్నాయిఓటీటీలో ఇప్పటికే ఎన్నో రకాల సినిమాలు సందడి చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఓటీటీల వాడకం మరింత ఎక్కువైంది. ఓ వైపు థియేటర్స్ లో సినిమాలు ఎంజాయ్ చేస్తూనే.. ఓటీటీలో సినిమాలు, సిరీస్ కు చూడటానికి కూడా ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తున్నారు. కొత్త సినిమాలు థియేటర్స్ లో రిలీజ్ అవుతుంటే ఓటీటీలో ప్రతి శుక్రవారం పదుల సంఖ్యలో సినిమాలు సందడి చేస్తున్నాయి. ఓటీటీలో ఇప్పటికే చాలా రకాలా సినిమాలు అందుబాటులో ఉన్నాయి. ఓటీటీలో ఇప్పటికే చాలా సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ట్రెండింగ్ లో ఉన్నాయి. అలాగే ఓటీటీలో ఆకట్టుకుంటున్న సినిమాల్లో హారర్ జోనర్ సినిమాకు చాలానే ఉన్నాయి. ప్రేక్షకులు ఇలాంటి సినిమాలు చూడటానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తుంటారు. భయపడుతూనైనా హారర్ సినిమాలు చూడటానికి ఆసక్తి చూపిస్తుంటారు ఆడియన్స్.ఇది కూడా చదవండి : క్రికెటర్‌తో ఎఫైర్.. ఫ్రెండ్ భర్తతో ఆ యవ్వారం.. పెళ్ళికి ముందే ప్రెగ్నెంట్.. ఎవరో తెలుసా.?ఇక ఇప్పుడు ఓ హారర్ సినిమా ఓటీటీలో తెగ ట్రెండ్ అవుతుంది. ఈ సినిమాను ఒంటరిగా చూడకపోవడమే మంచిది. సీన్ సీన్ కు సుస్సూ పడిపోతుంది. ఈ సినిమా ఇప్పుడు ఓటీటీని షేక్ చేస్తుంది.

# అన్ని మాకే చూపిస్తే రేపు నీ మొగుడికి ఏం చూపిస్తావ్



ఇటీవల కాలంలో సెలబ్రిటీలు సోషల్ మీడియాను ఓ సాధనంగా వాడుతున్నారనే విషయం అందరికి తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఈజీగా రీచ్ కావొచ్చనే అభిప్రాయం చాలామంది సెలబ్రిటీల్లో నెలకొంది. అయితే కొంతమంది సెలబ్రిటీలు ఈ సోషల్ మీడియా ద్వారా తమ టాలెంట్‌ను బయటపెడుతున్నారు. సోషల్ మీడియా ద్వారా పాపులర్ అయిన వారి లిస్ట్‌లో హీరోయిన్లు కూడా ఉన్నారు. అలా సోషల్ మీడియాలో పాపులర్ అయిన హీరోయిన్ మాళవిక శర్మ కూడా ఒకరు.

మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది.మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ , ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది.మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది.మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో ఉంటుంది.

## మాస్ కా దాస్ నవ్వులు పూయిస్తే 'లైలా' ట్రైలర్ రిలీజ్




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ లేటెస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా.. ఈ నెల ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ సినిమాలో విశ్వక్ సేన్ తొలిసారి లేడీ గెటప్‌లో కనిపించనుండడంతో ఈ సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో ఇప్పటికే విడుదలైన సినిమా పోస్టర్లు, టీజర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది.ఇక తాజాగా, ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ ఆద్యంతం ఫన్ రైడ్‌గా సాగింది. సోను మోడల్ పాత్రలో, లేడీ గెటప్ లో విశ్వక్ యాక్టింగ్.. కామెడీ ఆకట్టుకుంది.

## రామ్ చరణ్ 'చిరుత'పై అల్లు అరవింద్ కామెంట్స్.. మెగా ఫ్యాన్స్ ఫైర్

అసలు మెగా, అల్లు ఫ్యామిలీల మధ్య ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు. అభిమానులు కూడా మెగా, అల్లు అంటూ విడిపోయి సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. సోషల్ మీడియాలో రచ్చ చేస్తే పరవాలేదు కానీ.. ఒకరి సినిమాలను మరొకరు కించ పరుస్తూ.. ఆఖరికి విడుదల రోజే హెచ్‌డి ప్రింట్‌ని సోషల్ మీడియాలో వదిలి.. సినిమాలను కిల్ చేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాస్త పెద్దరికం ప్రదర్శించాల్సిన స్టార్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ కూడా.. మీడియా ముందు లేనిపోని కాంట్రవర్సీలకు ఊతం ఇస్తూ.. మెగా, అల్లు అభిమానుల మధ్య మరింతగా ఆగ్రహ జ్వాలలను రగిలిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే..

అవును.. అల్లు అరవింద్ తీరు చూస్తున్న వారంతా అనుకుంటున్న మాట ఇదే. పేరుకు 'తండేల్' మూవీ ప్రమోషనల్ ఈవెంట్సే అయినా.. ఆ ఈవెంట్స్‌లో ఎక్కువగా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పేరు.. లేదంటే, ఆయన నటించిన



సినిమాల పేర్లు ఎక్కువగా వినిపిస్తుండటం చూసిన వారెవరైనా సరే.. ఇదే మాట అనుకుంటున్నారు. రీసెంట్‌గా జరిగిన 'తండేల్' ప్రీ రిలీజ్ వేడుకలో దిల్ రాజుని పక్కన పెట్టుకుని 'గేమ్ చేంజర్' స్థాయిని తగ్గిస్తూ అల్లు అరవింద్ చేసిన కామెంట్స్ ఎలా వైరల్ అయ్యాయో తెలిసిందే. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో 'చిరుత' సినిమాపై అల్లు అరవింద్ చేసిన వ్యాఖ్యలు మెగాభిమానులకు ఆగ్రహాన్ని తెప్పిస్తున్నాయి. రామ్ చరణ్ డెబ్యూ మూవీ 'చిరుత' జస్ట్ యావరేజ్ ఫిల్మ్‌గా నిలిస్తే.. ఆ తర్వాత 'మగధీర' సినిమాతో పెద్ద హిట్ ఇచ్చాను అంటూ అల్లు అరవింద్ ఈ ఇంటర్వ్యూలో చెప్పడం కాంట్రవర్సీకి కేరాఫ్ అడ్రస్‌గా మారింది.రామ్ చరణ్ హీరోగా పరిచయమైన చిత్రం 'చిరుత'. ఈ సినిమాకు డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకుడు. 2007లో రూ. 9 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా అప్పట్లోనే రూ. 25.23 కోట్ల షేర్‌ని రాబట్టి సంచలన విజయాన్ని నమోదు చేసింది. అంతేకాదు.. స్టార్ హీరోలైన మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి వారు పరిచయమైన చిత్రాలు కలెక్షన్ల పరంగా తీవ్ర నిరాశను మిగిల్చితే.. రామ్ చరణ్ తన పరిచయ చిత్రంతో కలెక్షన్ల పరంగా రికార్డులు క్రియేట్ చేశారు. 2007లో సెకండ్ హయ్యస్ట్ గ్రాసర్‌గా, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 8వ హయ్యస్ట్ గ్రాసర్ చిత్రంగా అప్పట్లో 'చిరుత' రికార్డును క్రియేట్ చేసింది.

## లైలా సినిమాలో విశ్వక్ లేడీ గెటప్‌కు వాయిస్ ఇచ్చిన స్టార్ సింగర్ ఎవరో తెలుసా.?



విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు యంగ్ హీరో విశ్వక్ సేన్. హీరోలు అమ్మాయిలుగా చేసిన సినిమాలు కొన్ని ఉన్నాయి. లేడీ గెటప్స్ లో అద్భుతంగా కనిపించి ఆకట్టుకున్నారు హీరోలు. ఇప్పుడు ఇదే నేపథ్యంతో విశ్వక్ సేన్ రానున్నాడు. ఈ కుర్ర హీరో నటిస్తున్న లేటెస్ట్ మూవీ పేరు లైలా. చివరిగా మెకానిక్ రాకీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు విశ్వక్ సేన్.గతేడాది ఏకంగా మూడు సినిమాలతో అభిమానులను పలకరించాడు విశ్వక్ సేన్. గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, మెకానిక్ రాకీ సినిమాలతో ఆడియెన్స్ ను అలరించాడు. ఇప్పుడు లైలాగా మరోసారి మనల్ని ఎంటర్ టైన్ చేసేందుకు వస్తున్నాడీ యంగ్ హీరో. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా భాగం పూర్తయ్యింది. ప్రమోషన్లలో భాగంగా ఈనెల 17న సినిమా టీజర్‌ను రిలీజ్ చేయనున్నారు. అలాగే ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న లైలా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారని తెలుస్తోంది. ఈ సినిమాకు లియోన్ జేమ్స్ స్వరాలు సమకూర్చారు. తాజాగా లైలా మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861